PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

సోమవారం 02-02-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 153 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

## గగన్‌యాన్.. మానవరహిత మిషన్ కోసం 8వేల టెస్టులు: ఇస్రో




భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గగన్‌యాన్ ప్రాజెక్టులో ఇస్రో కీలక ముందడుగు వేసింది. ప్రాజెక్టులో భాగంగా మానవ రహిత రాకెట్‌ను నింగిలోకి పంపేందుకు సిద్ధమవుతున్నామని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ తెలిపారు. క్షేత్రస్థాయిలో పరీక్షించిన 8వేలకు పైగా ప్రయోగాలు సఫలమయ్యాయని వెల్లడించారు.

## అధికారంలోకి వస్తే.. 45 రోజుల్లో సరిహద్దుల్లో కంచె: అమిత్ షా




# బడ్జెట్ అంటేనే..

## పన్నులు, రాయితీలు..కోతలు..!

బడ్జెట్ అంటేనే..పన్నులు, రాయితీలు.. కోతలు..కేటాయింపులు అన్న సంగతి తెలిసిందే. అయితే ఎన్ని బడ్జెట్లు వచ్చినా సగటు భారతీయుడి బతుకుమారడం లేదు. ఉద్యం రాక కొందరు, చేసిన అప్పులు తీర్చ లేక కొందరు..పంటలకు గిట్టుబాటు లేక కొందరు రైతులు..పంటల కోసం చేసిన అప్పులు తీర్చలేక మరికొందరు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశంలో మౌళికంగా మార్పులు తీసుకుని వచ్చేలా బడ్జెట ప్రభావం చేయలేకపోతోంది. అనేక విధాలుగా చేసే అవకావం ఉన్నా ప్రభుత్వాలు అచేతనంగా ఉంటున్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకోని బడ్జెట్లు ఎన్ని ప్రవేశ పెట్టినా భారత్ ఆర్థిక ప్రగతి గొర్రతోక బెత్తెడే అన్న చందంగా ఉండిపోతోంది.

పేజి 2లో




## నేటి బడ్జెట్

### నిర్మలమ్మకు ప్రత్యేకం




ఒకే ప్రధాని దగ్గర ఆర్థిక మంత్రిగా రికార్డు



## ఏప్రిల్ 30 నాటికి..

### అయోధ్య రామాలయ పనులు పూర్తి

ఉత్తర్‌ప్రదేశ్ అయోధ్యలోని రామాలయ నిర్మాణానికి చెందిన మిగిలిన పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఏప్రిల్ 30 నాటికి నిర్మాణ పనులు పూర్తవుతాయని ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్ర మిశ్రా తెలిపారు.

విలేకరులతో మిశ్రా మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి ఎల్ అండ్ టీ, టీసీఎస్ కంపెనీలు మూడేళ్ల కాలానికి ఒప్పందం చేసుకున్నాయని తెలిపారు. మిగిలిన పనుల నిమిత్తం కంపెనీలకు చెందిన బృందాలు ఆలయం వద్ద విధులు నిర్వర్తిస్తాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు మొత్తం ఖర్చు రూ.19 వందల కోట్లు అవుతుందని, ఇప్పటివరకు రూ.16 వందల కోట్లు చెల్లించామని వెల్లడించారు. ఏప్రిల్ 30 నాటికి పేపర్ వర్క్, బిల్లు చెల్లింపులు కూడా పూర్తవుతాయన్నారు. ఆ తర్వాత ఆలయం శ్రీరామ జన్మభూమి ఆలయ ట్రస్ట్ పరిధిలోకి వస్తుందన్నారు.నగర శైలిలో నిర్మిస్తోన్న ఈ రామమందిరం 2.7ఎకరాల్లో విస్తరించి ఉంది. 380 అడుగుల పొడవు, 250 అడుగుల వెడల్పు, 161 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మిస్తున్నారు. మొత్తంగా 392 స్తంభాలు, 44 ద్వారాలు ఉంటాయి. అయోధ్యలో రెండేళ్ల క్రితం బాలరాముడి ప్రాణప్రతిష్ఠ జరిగిన సంగతి తెలిసిందే.

## గోడకు నోటీసులు అంటించి..

### పైశాచిక ఆనందం పొందారు: కేటీఆర్



హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సిట్ రెండోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసును నందినగర్‌లోని ఆయన నివాసం గోడకు అతికించడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. 'ఎక్స్' వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేశారు."తెలంగాణ సాధకుడు, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, మాజీ సీఎం కేసీఆర్ మీద ఈ దుర్మార్గపు వైఖరి ఏంటి కేసీఆర్ స్వయంగా తానుంటున్న నివాసం చిరునామాతో పోలీసులకు సమాధానం ఇచ్చిన తర్వాత కూడా.. ఆయన లేని నివాసానికి రాత్రిపూట వచ్చి గోడకు నోటీసులు అంటించి పైశాచిక ఆనందం పొందడం దారుణం.

పేజి 2లో

# ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే: సీఎం రేవంత్

తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది.

హైదరాబాద్: తెలంగాణ మున్సిపల్ ఎన్నికలపై కాంగ్రెస్ పార్టీ ఆన్‌లైన్ మీటింగ్ నిర్వహించింది. ఈ జూమ్ మీటింగ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా నుంచే పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పార్టీ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తి కావడంతో తదుపరి కార్యాచరణపై పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు, నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు.

"ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి. అభ్యర్థుల ఎంపికలో నిర్లక్ష్యం వద్దు. భాజపా, బీఆర్ఎస్ అభ్యర్థులకు దీటుగా కాంగ్రెస్ అభ్యర్థులు ఉండాలి. ప్రతి డివిజన్, ప్రతి వార్డు గెలుపు మనకు ముఖ్యమే. రెబల్స్ విషయంలో మాట్లాడి సమన్వయం చేసుకోవాలి. పార్టీ బలహీనంగా ఉన్న మున్సిపాలిటీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు, మంత్రుల మధ్య అంతరం లేకుండా చూడాలి" అని పార్టీ శ్రేణులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు చేశారు.



# సిట్ నోటీసులపై కెసిఆర్ సమాలోచనలు

కెటిఆర్, హరీష్ రావులతో పాటు న్యాయనిపుణల సలహాలు
సిట్ విచారణకు హాజరుపై తొలగని ప్రతిష్టంభన



ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ జారీ చేసిన నోటీసులపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. నేతలు, న్యాయవాదులతో ఎర్రవల్లిలో సమాలోచనలు చేశారు. కేటీఆర్, హరీశ్‌రావు శు క్రవారం నుంచి ఎర్రవల్లిలోనే ఉన్నారు. ఆదివారం నాటి సిట్ విచారణ అంశంపై చర్చిస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలో తాను ఉంటున్న ఇంటికే వచ్చి విచారించాలన్న కేసీఆర్ విజ్ఞప్తిని సిట్ తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గం: మంత్రి పార్థసారధి

అమరావతి: వైకాపా నేత అంబటి రాంబాబుపై మంత్రి పార్థసారథి, తెదేపా సీనియర్ నేత వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు తండ్రిని ఉద్దేశించి అంబటి చేసిన వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గమని పార్థసారథి విమర్శించారు. "అంబటి రాంబాబు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితి ఏర్పడింది. బేషరతుగా క్షమాపణలు చెప్పాలి" అని డిమాండ్ చేశారు.



## తెలంగాణపై ప్రధానికి చిన్నచూపు..

ఈసారైనా బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి: పొన్నం



# సంపాదకీయం

## సివిల్ సర్వీసుల్లో అగ్నిపరీక్షలు

జీవితంలో ఎప్పుడూ రెండు దార్లు మన ముందుంటాయి. ఒకటి విశాలమైనది-- సులభంగా వెళ్ళగలిగినదే కానీ వినాశనం వైపు నడిపిస్తుంది. రెండవది ఇరుకైన దారి-- వెళ్ళడం కష్టమే అయినా జీవితాన్ని గౌరవప్రదంగా, ప్రశాంతంగా సాగించే అవకాశాన్నిస్తుంది.

ఈ రాశుల వారికి గుడ్ న్యూస్.. ఇకపై తిరుగు లేదు!
ఢిల్లీలో ఘోరం.. మహిళా కమాండోను కొట్టి చంపిన భర్త..
స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోంది: మంత్రి
టీ20 వరల్డ్ కప్-2026 నుంచి బంగ్లా ఔట్.. తొలిసారి స్పందించిన
దానం నాగేందర్ కేసు విచారణ.. పాడి కౌశిక్‌రెడ్డి ఏమన్నారంటే
వచ్చే బడ్జెట్లో బంగారం కొనుగోళ్ల మీద పాన్-ఆధార్ పరిమితి పెంచ
మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపితకు ప్రధాని మోదీ ఘన ని
పీటీ ఉష కుటుంబంలో విషాదం.. భర్త శ్రీనివాసన్ కన్నుమూత
నిరుద్యోగులకు ఏపీ సర్కార్ శుభవార్త.. ఉగాది నాటికి..
రేవంత్ నయా రికార్డ్.. హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ పొందిన తొ
మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళి
మైక్రోసాఫ్ట్‌కు షాక్.. 424 బిలియన్ డాలర్లు ఆవిరి!
మహాత్మునికి సీఎం చంద్రబాబు ఘన నివాళి

ఈ రాశుల వారికి గుడ్ న్యూస్.. ఇకపై తిరుగు లేదు!
ఢిల్లీలో ఘోరం.. మహిళా కమాండోను కొట్టి చంపిన భర్త..
స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోంది: మంత్రి
టీ20 వరల్డ్ కప్-2026 నుంచి బంగ్లా ఔట్.. తొలిసారి స్పందించిన
దానం నాగేందర్ కేసు విచారణ.. పాడి కౌశిక్‌రెడ్డి ఏమన్నారంటే
వచ్చే బడ్జెట్లో బంగారం కొనుగోళ్ల మీద పాన్-ఆధార్ పరిమితి పెంచ
మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతిపితకు ప్రధాని మోదీ ఘన ని
పీటీ ఉష కుటుంబంలో విషాదం.. భర్త శ్రీనివాసన్ కన్నుమూత
నిరుద్యోగులకు ఏపీ సర్కార్ శుభవార్త.. ఉగాది నాటికి..
రేవంత్ నయా రికార్డ్.. హార్వర్డ్ నుంచి సర్టిఫికెట్ పొందిన తొ
మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నివాళి
మైక్రోసాఫ్ట్‌కు షాక్.. 424 బిలియన్ డాలర్లు ఆవిరి!
మహాత్మునికి సీఎం చంద్రబాబు ఘన నివాళి

నేను పదవీ విరమణ చేసి పదిహేనేళ్ళు అయ్యింది. ఈ కాలంలో నాకు బాగా సంతృప్తినిచ్చిన పని-- సివిల్ సర్వీసెస్ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమయిన మార్గదర్శనం చేయడం. ఆ ప్రయత్నాల్లో భాగంగా నేను వాళ్ళకు ప్రధానంగా చేసే సూచన-- నిజాయితీ, నైతిక ప్రవర్తనల గురించే. ఆకర్షణీయమైన జీతభత్యాలు, సమాజంలో హోదా, గుర్తింపులు మాత్రమే కాదు, మరే ఇతర వృత్తిలో లేని విధంగా-- ఒక మంచి పని చేసే అవకాశం, అధికారం సివిల్ సర్వీసు ఉద్యోగికి ఎప్పుడూ చేతిలో ఉంటాయి.

అఖిల భారత సర్వీసు ప్రాముఖ్యాన్ని మన రాజ్యాంగం మాత్రమే ప్రస్తావించింది. ప్రపంచంలో మరే దేశ రాజ్యాంగంలో కనపడని ప్రత్యేకత ఇది. ఇంత తిరుగులేని ఆకర్షణ, దానికి తోడు పూర్తి భద్రత మీకు అండగా ఉన్నప్పుడు... ఇక భయమెందుకు ప్రలోభాల కోసం కక్కుర్తి ఎందుకు అని అడుగుతుంటా ఆ యువతీయువకులను, కాబోయే సివిల్ సర్వీస్ అధికారులని. రాజకీయాలు, అకౌంటెన్సీ, న్యాయ వ్యవహారాలు, వైద్యం, వ్యాపారం, పరిశ్రమలు, వైజ్ఞానిక రంగం... సివిల్స్ మాత్రమే కాదు... ఏ రంగంలో అయినా ఈ రెండు అడ్డంకులూ అనుక్షణం అగ్నిపరీక్షలు పెడుతూనే ఉంటాయి. ఈ సవాళ్ళను అధిగమించే సామర్థ్యం మీరు ప్రదర్శిస్తే... అది మీ వృత్తి జీవితాన్ని ఫలప్రదం చేయడంతో పాటూ సమాజంలో మీకో ఉన్నత స్థానం కల్పిస్తుంది, అని వాళ్ళకి చెబుతూ ఉంటాను.

మన దేశం చేసుకున్న అదృష్టం ఏమిటంటే... ప్రతి రంగంలోనూ ఎక్కువ మంది బాగా కష్టపడతారు. నీతి, నిజాయితీతో మెలగుతుంటారు. దేశం పట్ల, ప్రజల పట్ల ప్రేమాభిమానాలతో పనిచేసే వాళ్ళయి ఉంటారు. అదృష్టవశాత్తూ నేను కూడా ఈ కోవకు చెందినవాడిగానే భావించుకుంటా. ప్రలోభాలు, ఒత్తిడులు నా ఉద్యోగ జీవితంలో ఎన్నోసార్లు నాకు అగ్నిపరీక్ష పెట్టాయి.

రాష్ట్రపతిగా ఉన్న జ్ఞానీ జైల్‌సింగ్ గుండె ఆపరేషన్ కారణంగా 45 రోజులు విధులకు దూరంగా ఉండాల్సి వచ్చింది. అప్పుడు ఉప రాష్ట్రపతిగా ఉన్న హిదాయతుల్లాని ఆయన స్థానంలో పనిచేయమన్నారు. అంటే రాష్ట్రపతి హోదాలో.. అని హిదాయతుల్లా గారి భావన. (గతంలో ఆయన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నప్పుడు.. రాష్ట్రపతి పదవికి వి.వి.గిరి రాజీనామాతో ఖాళీ ఏర్పడింది. అప్పుడు హిదాయతుల్లాను తాత్కాలిక రాష్ట్రపతిగా విధులు నిర్వర్తించమన్నారు. తాత్కాలిక రాష్ట్రపతి.. అన్న పదవి రాజ్యాంగంలో ఉండదు అని చెప్పి... రాష్ట్రపతి హోదాలోనే ఆ విధులు నిర్వర్తించారు. దాంతో ఇది కూడా అలాగే అని ఆయన అభిప్రాయపడి ఉండవచ్చు.) అప్పుడు ఆయనకు సెక్రటరీగా ఉన్న నేను దానితో విభేదించాను. గతంలో లాగా ఇప్పుడా పదవి ఖాళీ కాలేదు, కాబట్టి జైల్ సింగ్ తిరిగొచ్చేదాకానే కాబట్టి.. 'రాష్ట్రపతి విధులు నిర్వర్తించే ఉపరాష్ట్రపతి' గానే మీరుంటారు... అని స్పష్టం చేసాను. దానికి ఆయన వెటకారంగా "అంటే నేను వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా డిస్చార్జింగ్ ది డ్యూటీస్ ఆఫ్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా... అని రబ్బరు స్టాంపు తయారు చేయించుకుని సంతకాలు పెట్టాలా" అని అడిగారు. అప్పుడు నేను-- "జైల్ సింగ్ పదవిలో ఉన్నప్పుడే మీరు కూడా రాష్ట్రపతి హోదాలో ఉండడం.. అంటే ఇద్దరు రాష్ట్రపతులు ఉన్నట్లు కదా.. దానికి రాజ్యాంగం ఒప్పుకోదు కదా!" అని చెప్పి వచ్చేసాను. అప్పుడు లా సెక్రటరీగా ఉన్న పేరిశాస్త్రిని ఉపరాష్ట్రపతి సంప్రదిస్తే.. "ఈ విషయంలో ఈ అధికారి తెలిపిందే కరెక్ట్" అని చెప్పారు. హిదాయతుల్లాకు నా సలహా రుచించకపోవచ్చు, ఆయన నొచ్చుకుని కూడా ఉండవచ్చు. కానీ ఆయనంటే నాకు అపారమైన గౌరవం. ఆయన పండితుడు, పెద్దమనిషి, నిజాయితీపరుడు... అయినా మేం రూల్స్‌కు బందీలం కదా! రేపు చరిత్రకారులు హిదాయతుల్లా వంటి వారిని నిందించకుండా కాపాడవలసిన గురుతర బాధ్యత మామీదే ఉంటుంది కదా!ఒకసారి ముఖ్యమంత్రి చంద్రబాబు పిలిపిస్తే కేంద్ర సర్వీసులో ఉన్న నేను రాష్ట్రానికి తిరిగివచ్చి ప్రధాన కార్యదర్శిగా పదవిని చేపట్టిన మొదటి వారంలోనే.. ఒక చిన్న విషయంపై ఆయనతో ముఖాముఖి తలపడాల్సి వచ్చింది. అలవాటు ప్రకారం ఆయన చాలా విసుగ్గా "మీ హనీమూన్ (పదవి తాలూకు కొత్తదనం) ముగిసింది. ఇక పనిమీద శ్రద్ధపెడితే మంచిది. ఇక్కడ ప్రతిదీ తలాతోక లేకుండా గందరగోళంగా ఉంది" అనడంతో అవాక్కయ్యా.

ఆత్మాభిమానం దెబ్బతినడంతో రోషాన్ని నిగ్రహించుకుంటూ "నేనెప్పుడూ చీఫ్ సెక్రటరీ పదవి కావాలని తాపత్రయపడలేదు" అన్నాను. ఆయన ఏడేళ్ళ పదవీకాలంతో పోలిస్తే నేను అక్కడికి వెళ్ళి వారం రోజులు కూడా కాలేదు. అప్పటివరకూ నేనెప్పుడు మా అమ్మానాన్నలతో కానీ, టీచర్ల దగ్గర కూడా ఇలా మాటలు పడలేదు. "ఇప్పటికి నా సర్వీసు 35 ఏళ్ళు పూర్తయింది. మహా అయితే మరో రెండేళ్ళు మిగిలి ఉందేమో. దాన్ని కూడా వదులుకుని హాయిగా... గడచిన సర్వీసుకాలపు జ్ఞాపకాలతో రిటైరయిపోతా. ఇప్పటికిప్పుడే నా రాజీనామా ఇచ్చేస్తా" అని చాలా ప్రశాంతంగానే అయినా విస్పష్టంగా చెప్పి బయటకు వచ్చేశా. ఆయన నొచ్చుకున్నట్లున్నారు. వెంటనే ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి ఎస్వీ ప్రసాద్‌ను నా వెనకే పంపారు. ఆ చర్చలప్పుడు ప్రసాద్ కూడా అక్కడే ఉన్నారు. ప్రసాద్ నాకు సర్దిచెప్పి తిరిగి అక్కడికి తీసుకెళ్ళారు. ఇష్టం లేకపోయినా వెళ్ళా. ముఖ్యమంత్రి చిరునవ్వు నవ్వి, జరిగిన దానికి పశ్చాత్తాప ధోరణిలో.. "నాకు మరో ఉద్దేశం ఏదీ లేదు. ఆ మాటలను నేను మీరనుకున్న అర్థంలో అనలేదు. ఒకవేళ మిమ్మల్ని మనస్తాపానికి గురి చేసి ఉంటే సారీ. వాటిని పట్టించుకోకండి. మీ పని మీరు చేసుకోండి. నా సపోర్టు మీకు ఎంతగా ఉంటుందో మీరే చూస్తారు" అన్నారు. అప్పటికి నేను కూడా చల్లబడ్డా.. అంతకుముందు తొందరపడి నేనలా అతిగా ప్రవర్తించినందుకు నొచ్చుకున్నా. మేం షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నాం. దాని తరువాతే ప్రధాన కార్యదర్శిగా నా అసలు విధి నిర్వహణ మొదలయింది.సాధారణంగా ప్రభుత్వ ఫైళ్ళు రెండు రకాలుగా ఉంటాయి... ఒకటి కరెంట్ ఫైల్-- అంటే నడుస్తున్న విషయానికి సంబంధించిన సంప్రదింపులతో ఉండేది. మరొకటి నోట్ ఫైల్-- దానిని పరిశీలించిన వారి అభిప్రాయాలు, సిఫార్సులు, తుది నిర్ణయం వంటివి ఉంటాయి. నోట్ ఫైళ్లలో

# బడ్జెట్ అంటేనే..

# పన్నులు, రాయితీలు..కోతలు..!

మొదటి పేజీ తరువాయి

యన ఆరథిక వ్యవస్థలను అర్థం చేసుకోలేక పోతున్నారు. వచ్చే సంపదను వృధా చేస్తున్నారు. ప్రధానంగా రాజకీయంగా వారి దుబారా ఖర్చులకు ఎక్కువ మొత్తం వృదా అవుతోంది. రాజకీయ నేతల జీతాలు, పెన్షన్ల, విమాన ప్రయాణాలు, అద్దెలు, అలవెన్సులు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాండంత జాబితా తయారవుతుంది. వీటిలో కోతపెట్టే పని ఏ బడ్జెట్ చేయలేక పోయింది. మోడీ గత 12 ఏళ్లుగా కూడా ఈ పనిచేయలేదు. ఇకముందు చేస్తారన్న గ్యారెంటీ లేదు. రాజకీయ నాయకుల విలాసాలకు ప్రజల డబ్బు ఖర్చు పెట్టాల్సి వస్తోంది. ప్రజలేమో అధికర ధరలు, పన్నులు, అప్పులతో తిప్పలు పడుతున్నారు. ఇక బడ్జెట్ విషయానికి వస్తే...గతంలో.. సంప్రదాయకంగా ఫిబ్రవరి చివరి రోజున సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను ప్రవేశపెట్టేవారు. ఇంగ్లాండ్, భారత్ లలో ఒకేసారి ప్రకటనలు చేయగలిగే వలసరాజ్యాల యుగం నాటి సంప్రదాయంగా ఈ సమయం ఉంది. అయితే భారతదేశం లండన్ సమయం కంటే 4 గంటల 30 నిమిషాలు ముందుంది. కాబట్టి ఇండియాలో సాయంత్రం 5 గంటలకు బడ్జెట్ ను సమర్పించడం వల్ల యూకేలో మరుసటి రోజు ఉదయం పూట జరుగుతుంది. అయితే 1999లో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వంలో అప్పటి ఆర్థిక మంత్రి యశ్వంత్ సిన్హా ఉదయం 11 గంటలకు బడ్జెట్‌ను ప్రవేశపెట్టి.. తొలిసారి సమయాన్ని మార్చారు. అప్పటి నుంచి బడ్జెట్‌లను ఉదయం 11 గంటలకు ప్రవేశపెడుతున్నారు. ఒకప్పుడు బడ్జెట్‌ను ఫిబ్రవరి నెల చివరి రోజున ప్రవేశపెట్టేవారు. ఇది బ్రిటీష్ కాలం నుంచి వస్తున్న ఆచారం. అయితే 2017లో మోదీ ప్రభుత్వం ఈ పాత సంప్రదాయాన్ని మార్చేసింది. నాటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ తేదీని ఫిబ్రవరి 1కి మార్చారు. మన దేశంలో కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1న మొదలవుతుంది. ఫిబ్రవరి చివరలోబడ్జెట్ ప్రవేశపెడితే, దానిపై చర్చలు ముగిసిన.. నిధులు విడుదలయ్యే సరికి మే లేదా జూన్ నెల వచ్చేది. దీనివల్ల కొత్త పథకాలు ప్రారంభం కావడానికి ఆలస్యమయ్యేది. అందువల్ల ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెడితే.. ఏప్రిల్ 1 నాటికి అన్ని పక్రియలు పూర్తవుతాయి. 2017 నుంచి ఈ కారణంతోనే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశ పెడుతున్నారు. ఇకపోతే దేశ చరిత్రలోనే తొలిసారిగా ఆదివారం నాడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నారు. ఫిబ్రవరి 1 ఆదివారం అయినా సంప్రదాయం మేరకు బడ్జెట్ ప్రతిపాదనలకు పార్లమెంట్ సిద్ధంగా ఉంది. వరుసగా 9వసారి ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్ ను ప్రవేశపెడతారు. ఆదాయపు పన్ను స్లాబ్‌లలో ఏవైనా మార్పులు ఉంటాయా? అని మధ్యతరగతి ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా స్టాండర్డ్ డిడక్షన్ పరిమితిని పెంచుతారని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రకటనలు మీ భవిష్యత్తు పొదుపు, పన్ను బాధ్యతలపై నేరుగా ప్రభావం చూపుతాయి. గ్యాస్ సిలిండర్ ధరల సవరణ ప్రతి నెల ఒకటో తేదీన ఆయిల్ కంపెనీలు ఎల్‌పీజీ ధరలను సమీక్షిస్తాయి. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరల్లో వస్తున్న మార్పుల వల్ల ఫిబ్రవరి 1 ఉదయం 6 గంటలకే కొత్త ధరలు వెల్లడికానున్నాయి. కమర్షియల్ సిలిండర్లతో పాటు డొమెస్టిక్ గ్యాస్ ధరలు తగ్గుతాయా లేదా పెరుగుతాయా అనేది నేడు తేలిపోతుంది.బ్యాంకింగ్, సేవింగ్స్ ఖాతాల్లో మార్పులు ఫిబ్రవరి 1 నుంచి ఐసీఐసీఐ , హెచ్‌డిఎఫ్‌సి వంటి ప్రధాన బ్యాంకులు తమ సేవా రుసుములను మార్చుతున్నాయి. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ రివార్డ్ పాయింట్లు, రెంట్ పేమెంట్స్‌పై అదనపు ఛార్జీలు , మినిమమ్ బ్యాలెన్స్ మెయింటెనెన్స్ నియమాలు మారబోతున్నాయి. కొన్ని బ్యాంకులు తమ ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను కూడా సవరించే అవకాశం ఉంది. ఇవన్నీ ఇలావుంటే దేశ ద్రవ్యలోటు 2025 డిసెంబరు చివరకు రూ.8.55 లక్షల కోట్లుగా నమోదైంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్యలోటు, జీడీపీలో 4.4శాతం లేదా రూ.15.69 లక్షల కోట్లుగా ఉండొచ్చని కేంద్రం అంచనా వేసింది. ఈ అంచనాల్లో తాజా గణాంకాలు 54.5 శాతానికి సమానం. 2024-25 ఇదే సమయంలో ద్రవ్యలోటు బడ్జెట్ లక్ష్యంలో 56.7 శాతంగా ఉంది. ప్రభుత్వ ఆదాయ, వ్యయాల వ్యత్యాసాన్ని ద్రవ్యలోటుగా పరిగణిస్తారు. కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ గణాంకాల ప్రకారం.. డిసెంబరు చివరకు ప్రభుత్వానికి రూ.25.25 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. బడ్జెట్ అంచనాల్లో ఈ మొత్తం 72.2 శాతానికి సమానం. ఇందులో రూ.19.39 లక్షల కోట్లు పన్నుల రూపేణ, రూ.5.39 లక్షల కోట్లు పన్నేతర ఆదాయంగా లభించింది. రుణ రహిత పెట్టుబడి సాధనాల్లో రూ.46,047 కోట్లు సమకూరాయి. ఏప్రిల్- డిసెంబరు నెలల్లో పన్ను ఆదాయంలో వాటా రూపేణ రాష్ట్రాలకు రూ.10.38 లక్షల కోట్లు బదిలీ చేశారు. 2024-25 ఇదే కాలంలో బదిలీ చేసిన మొత్తం కంటే ఇది రూ.1.37 లక్షల కోట్లు అధికం. ఏప్రిల్-డిసెంబరులో మొత్తం ప్రభుత్వ వ్యయాలు రూ.33.8 లక్షల కోట్లకు చేరాయి. బ్జడెట్ అంచనాల్లో ఇవి 66.7 శాతానికి సమానం. ఇందులో రూ.25.93 లక్షల కోట్లు రెవెన్యూ వ్యయాలు కాగా.. రూ.7.87 లక్షల కోట్లు పెట్టుబడి వ్యయాలు. రెవెన్యూ వ్యయాల్లో రూ.9.11 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు, రూ.3.17 లక్షల కోట్లు ప్రధాన రాయితీలకు వెచ్చించారు. ఇంతగా లోటు ఉన్నప్పటికీ ఆదాయం బాగానే ఉంటోంది. అంటే వృధా ఖర్చుల కారణంగా ద్రవ్యలోటు పెరుగుతోంది. దీనికి నిర్మలమ్మ సమాధానం బడ్జెట్‌లో లభిస్తుందా లేదా అన్నది చూడాలి. వృధాఖర్చుల, అనవసర పథకాలు వంటివన్నీ పక్కన పెడితే తప్ప దేశం గట్టెక్కదు.

## తెలంగాణపై ప్రధానికి చిన్నచూపు..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: బడ్జెట్‌లో తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించేలా రాష్ట్ర భాజపా ఎంపీలు కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరగాలన్నారు. బడ్జెట్‌లో తెలంగాణకు ఏం కావాలో ఎప్పటి నుంచో అడుగుతున్నామని తెలిపారు. తెలంగాణపై ప్రధాని మోదీ చిన్నచూపు చూస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ పుట్టుకనే ప్రధాని మోదీ అవమానించారని విమర్శించారు. ఆర్ఆర్ఆర్, మెట్రోకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని కోరారు."కేంద్రం నుంచి ఏమీ అడగబోమని గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అహంకారంగా మాట్లాడింది. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేంద్రంతో సయోధ్య కోరుకుంటోంది. బడ్జెట్‌లో మా ప్రతిపాదనలను కేంద్రం అంగీకరించాల్సిందే. తెలంగాణ ఎంపీలు రాష్ట్రం కోసం పోరాడాలి. భారత ఫ్యూచర్ సిటీకి కేంద్రం సహకరించాలి. రాష్ట్ర పెండింగ్ ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలపాలి" అని పొన్నం ప్రభాకర్ అన్నారు.

## గగన్‌యాన్.. మానవరహిత మిషన్ కోసం 8వేల టెస్టులు: ఇస్రో

మొదటి పేజీ తరువాయి

విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఆయన వ్యోమగాముల భద్రత దృష్ట్యా మూడు మానవ రహిత రాకెట్‌లను ప్రయోగిస్తున్నట్లు తెలిపారు. మొదటి ప్రయోగం మార్చిలో చేపట్టేందుకు శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారని వెల్లడించారు. రాకెట్‌లోని ప్రతి వ్యవస్థను పరిశీలిస్తున్నామని, గగన్‌యాన్ మిషన్ విజయవంతం చేయడమే అంతిమ లక్ష్యమని పేర్కొన్నారు. రెండో మానవ రహిత రాకెట్ ప్రయోగం ఈ ఏడాది చివరిలో ఉంటుందన్నారు. భారత వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపే లక్ష్యంతో ఇస్రో ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ మిషన్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు తుది దశకు చేరిందన్నారు.మానవ సహిత స్పేస్ మిషన్‌లో భాగంగా మార్చిలో 'వ్యోమమిత్ర'రోబోను పంపనున్నారు. 2027లో చేపట్టనున్న గగన్‌యాత్రకు వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా ఎంపికైన సంగతి తెలిసిందే.

## అధికారంలోకి వస్తే.. 45 రోజుల్లో సరిహద్దుల్లో కంచె: అమిత్ షా

మొదటి పేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో ప్రయోజనాలు పొందడం కోసం చొరబాటుదారులకు ఆశ్రయం కల్పించడం, అవినీతిని వ్యవస్థీకృతం చేయడం, సరిహద్దు భద్రతా చర్యలను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటోందని మండిపడ్డారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బ్యారక్‌పుర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన.. తాము అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లో రాష్ట్రంలో సరిహద్దు కంచె వేస్తామన్నారు."పశ్చిమ బెంగాల్‌లో చొరబాట్లు జరుగుతున్న తీరు దేశమంతటికీ ప్రధాన సమస్యగా మారింది. కోర్టు ఆదేశాల తర్వాత కూడా బార్డర్ ఫెన్సింగ్ కోసం బీఎస్ఎఫ్‌కు టీఎంసీ ప్రభుత్వం భూమిని కేటాయించడం లేదు. ఎందుకంటే.. చొరబాటుదారులను ఆ పార్టీ ఓటు బ్యాంకుగా చూస్తోంది. రాష్ట్ర పోలీసులు, అధికారులు అక్రమ వలసలను అడ్డుకోవడం లేదు. దీంతో నకిలీ ప్రతాలతో వాళ్లంతా దేశమంతా వెళ్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో దేశ భద్రత కోసం బెంగాల్‌లో భాజపా గెలుపు ఎంతో అవసరం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

## అంబటి రాంబాబు వ్యాఖ్యలు అత్యంత దుర్మార్గం: మంత్రి పార్థసారథి

మొదటి పేజీ తరువాయి

వారు కూడా ఛీకొడతారు: వర్ల

అంబటి రాంబాబు చరిత్ర ప్రజలకు తెలుసని, సభ్య సమాజం సిగ్గుపడేలా చంద్రబాబు గురించి అంబటి మాట్లాడారని వర్ల రామయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబటి అసభ్య వ్యాఖ్యలు చంద్రబాబు ఔన్నత్యాన్ని ఏమాత్రం తాకలేవని వర్ల అన్నారు. అంబటి మాటలు వింటే అతడికి సభ్యత, సంస్కారాలు లేవని అర్థమవుతుందని విమర్శించారు. అంబటి పదజాలాన్ని అతడి భార్యాబిడ్డలు కూడా ఛీకొడతారని వర్ల రామయ్య వ్యాఖ్యానించారు. భారతి గురించి మాట్లాడిన నేతను అరెస్ట్ చేయించి రిమాండ్‌కు పంపామని.. ఇప్పుడు అంబటిపై ఏం చర్యలు తీసుకుంటారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. వైకాపా రాజకీయ పార్టీనా రౌడీల పార్టీనా అసాంఘిక శక్తులకు అడ్డానా అని వర్ల రామయ్య తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

## నేటి బడ్జెట్ నిర్మలమ్మకు ప్రత్యేకం

మొదటి పేజీ తరువాయి

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న ఆదివారం కేంద్ర బడ్జెట్ 2026-27ను ప్రవేశపెట్టనున్నారు. ఈ ఏడాదితో ఆమె వరుసగా తొమ్మిదో సారి బడ్జెట్ ప్రవేశ పెట్టడం ద్వారా మహిళా ఆర్థికమంత్రిగా రికార్డు సాధించనున్నారు. ఇది భారతదేశ పార్లమెంటరీ, ఆర్థిక చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి. గతంలో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ అత్యధిక బడ్జెట్లను(10) ప్రవేశపెట్టిన రికార్డును కలిగి ఉన్నారు. అయితే ఆయన వరుసగా కాకుండా.. వేరు వేరు ప్రధానుల హయాంలో ప్రవేశపెట్టారు. అయితే నిర్మలమ్మ బడ్జెట్‌లో మెరుపులు ఉంటాయా...కొరడా దెబ్బలు తప్పవా అన్న దాని కోసం దేశం ఎదురు చూస్తోంది. ప్రపంచ ఆర్థిక మందగమనం నేపథ్యంలో బడ్జెట్‌పై ఊహాగానాలు చెలరేగుతున్నాయి. 1959-64లో ఆర్థిక మంత్రిగా మొరార్జీ దేశాయ్ మొత్తం 6 బడ్జెట్ లను, 1967-69 మధ్య 4 బడ్జెట్ లను సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి.చిదంబరం తొమ్మిది, ప్రణబ్ ముఖర్జీ ఎనిమిది బడ్జెట్ లను సమర్పించారు. వీరిద్దరూ వేరు వేరు ప్రధానుల హయాంలలో ఈ బడ్జెట్ లను ప్రవేశ పెట్టారు. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా 9బడ్జెట్ లను ప్రవేశపెట్టి.. ఒకే ప్రధాని హయాంలో అత్యధిక బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రిగా సీతారామన్ చరిత్ర సృష్టించనున్నారు. 2020 ఫిబ్రవరి 1న నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రజెంటేషన్ 2 గంటల 42 నిమిషాల పాటు చేసి అత్యంత పొడవైన బడ్జెట్ ప్రసంగం చేసిన రికార్డును నెలకొల్పారు. ఆ సమయంలో ఇంకా రెండు పేజీలు మిగిలి ఉండగానే తన ప్రసంగాన్ని ముగించారు. 1977లో హిరుభాయ్ ముల్జీభాయ్ పటేల్ చేసిన తాత్కాలిక బ్జడెట్ ప్రసంగం ఇప్పటివరకు అతి చిన్నదిగా ఉంది. ఇందులో 800 పదాలు మాత్రమే ఉంటాయి.

## సిట్ నోటీసులపై కెసిఆర్ సమాలోచనలు

మొదటి పేజీ తరువాయి

అక్కడకు రాలేమని చెబుతూ హైదరాబాద్‌లోనే విచారణకు హాజరు కావాలని స్పష్టం చేసింది. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో విచారణకు అందుబాటులో ఉండాలని పేర్కొంది. దీంతో ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌస్ వద్ద హడావుడి నెలకొంది. సిట్ నోటీసులపై మాజీ సీఎం కేసీఆర్ సమాలోచనలు జరుపుతున్నారు. నందినగర్ నివాసంలో సిట్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేదా అన్న దానిపై సస్పెన్స్ కొనసాగుతుంది. ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో తనని విచారించవచ్చన్న విజ్ఞప్తిని తిరస్కరించి నందినగర్ కే రావాలని సిట్ అధికారులు అంటున్నారు. సిట్ నోటీసులపై న్యాయ నిపుణుల సలహా తీసుకున్న అనంతరం కేసీఆర్ తీసుకుబోయే నిర్ణయంపై ఉత్కంఠ చెలరేగుతుంది. .అయితే ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డిలతో గులబీ బాస్ కేసీఆర్ సమావేశం అయ్యారు. ఫామ్ హౌస్ లోనే కేటీఆర్, హరీష్ రావు, సంతోష్ రావులు ఉన్నారు. నేడు మరోసారి బిఆర్ఎస్ కీలక నేతలతో కెసిఆర్ సమావేశం సమావేశం అయ్యారు. మరోవైపు ఫామ్ హౌస్ లో బీఆర్ఎస్ పార్టీలో చేరికల ప్రోగ్రాం కొనసాగుతుంది. కేటీఆర్ సమక్షంలో నాగార్జున సాగర్ నియోజకవర్గ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పార్టీ కండువా కప్పుకోనున్నారు.

## గోడకు నోటీసులు అంటించి..

మొదటి పేజీ తరువాయి



ఇది అహంకారం కాకపోతే మరేమిటి! 65 ఏళ్లు దాటిన వ్యక్తులను వారుంటున్న నివాసం వద్దే విచారించాలన్న నిబంధనను కూడా పోలీసులు అతిక్రమిస్తున్నారు" అని కేటీఆర్ మండిపడ్డారు.అసలు పోలీసులకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ మీద అవగాహన ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు. లేదా ముఖ్యమంత్రి చేతిలో కీలుబొమ్మల్లా ప్రతిపక్ష నాయకులను వేధించడమే పనా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులన్నీ ఛేదిస్తామని.. ప్రతి తప్పుడు పనిని వెలికితీసి తెలంగాణ ప్రజల ముందు పెడతామని తెలిపారు.

# మందు అంటే కేవలం టాబ్లెట్లే కాదు నిత్యజీవితంలో

# ప్రతిరోజు మందు వల్ల కలిగే ప్రయోజనాలు సేకరణ

- మందులు అంటే ఏమిటి
- త్వరగా నిద్రపోయి, త్వరగా లేవడం ఒక మందు.
- ఉదయాన్నే దేవుడిని స్మరించుకోవడం ఒక మందు.
- యోగా, ప్రాణాయామం మరియు వ్యాయామం మందులు.
- ఉదయం మరియు సాయంత్రం నడకలు కూడా మందులే.



మే కార్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా బ్యూరో ఇంచార్జ్ తాళ్ల రవీందర్ రెడ్డి

ఉపవాసం అన్ని రోగాలకు మందు సూర్యరశ్మి కూడా ఒక మందు మట్టి కుండలోని నీటిని తాగడం ఒక మందు చప్పట్లు కొట్టడం కూడా ఒక మందు.. ఆహారాన్ని బాగా నమిలి తినడం ఒక మందు నీరు తాగడం మరియు శ్రద్ధగా తినడం మందులు తిన్న తర్వాత వజ్రాసనంలో కూర్చోవడం ఒక మందు సంతోషంగా ఉండాలని నిర్ణయించుకోవడం ఒక మందు కొన్నిసార్లు, మౌనం ఒక మందు నవ్వు మరియు హాస్యాలు మందులు సంతృప్తి ఒక మందు. మనస్సు మరియు శరీరానికి శాంతి ఒక మందు నిజాయితీ మరియు సానుకూల దృక్పథం మందులు నిస్వార్థ ప్రేమ మరియు భావోద్వేగాలు కూడా మందులే ఇతరులకు మంచి చేయడం ఒక మందు పుణ్యం కలిగించే పని చేయడం ఒక మందు ఇతరులతో సామరస్యంగా జీవించడం ఒక మందు. కుటుంబంతో కలిసి తినడం, తాగడం మరియు సమయం గడపడం ఒక మందు. ప్రతి నిజమైన మరియు మంచి స్నేహితుడు డబ్బు లేకుండా లభించే ఒక పూర్తి వైద్యశాల.. ప్రశాంతంగా, చురుకుగా, ఆరోగ్యంగా మరియు ఉత్సాహంగా ఉండటం ఒక మందు. ప్రతి కొత్త రోజును పూర్తిగా ఆస్వాదించడం ఒక మందు.. చివరగా... ఈ సందేశాన్ని మరొకరికి పంపడం ద్వారా మంచి పని చేసిన ఆనందం కూడా ఒక మందు. ప్రకృతి గొప్పతనాన్ని అర్థం చేసుకోవడం ఒక మందు. ఈ మందులన్నీ ఎటువంటి దుష్ప్రభావాలు లేకుండా పూర్తిగా ఉచితం! పాటించండి పది మందికి పంపండి

## విద్యుత్ ఉద్యోగులతో విద్యుత్ సమస్యపై చర్చించిన బద్ధం కొండల్ రెడ్డి

మేకార్తి దినపత్రిక



శేరిలింగంపల్లి డివిజన్, పాపిరెడ్డి నగర్ లో గచ్చిబౌలి ఏడీఈ. శివ ప్రసాద్, ఏఈ. తారానగర్ హుస్సేన్, లైన్ ఇన్స్పెక్టర్ బ్రహ్మం, తారా నగర్ విద్యుత్ ఉద్యోగులందరూ కలిసి బస్తిబాట చేపట్టిన సందర్భంగ వారితో పాపిరెడ్డి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు బద్ధం కొండల్ రెడ్డి విద్యుత్ సమస్యపై చర్చించారు. చర్చలలో నూతనంగా సింగల్ స్తంభంపై మూడు ట్రాన్స్ ఫార్మర్ లను ఏర్పాటు చేస్తామని విద్యుత్ ఉద్యోగులు చెప్పారు. కార్యక్రమంలో కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ తో చర్చించిన బండి రమేష్

మేకార్తి దినపత్రిక



టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వసాహరణ మూసాపేట్ లోని కార్యాలయంలో కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి పనులపై రమేష్ ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు రూ 10 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు జిహెచ్ఎంసి ఆమోదించింది .ఈ మేరకు పలు డివిజన్ల లో చేపట్టాల్సిన పనులను జనరల్ కమిషనర్ కు రమేష్ వివరించారు జోనల్ కార్యాలయం నుంచి మూసాపేట చౌరస్తా వరకు రహదారి విస్తరణ పనులు త్వరలో ప్రారంభించనున్నారు .ఈ సందర్భంగా ఇల్లు స్థలాలు కోల్పోయే వారికి జిహెచ్ఎంసి నుంచి నష్టపరిహారాన్ని త్వరలోనే అందించనున్నట్టు వారు తెలిపారు. భరత్ నగర్ లో నిర్మించనున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఆంజనేయ నగర్ గోపాల్ నగర్ సిక్స్ ప్లేస్ పార్కుల్లో అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభించనున్నట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య ఉన్నారు.

## కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులు పెడుతున్నారు. .ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మేకార్తి దినపత్రిక



శనివారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తెచ్చిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఇద్దరు మంత్రులు సమ్మక్క సారక్క కి ఆహ్వానం ఎర్రవల్లి ఫాం హౌస్ లో ఇచ్చినప్పుడు కెసిఆర్ ని సిట్ విచారణ అక్కడ చేస్తే తప్పు ఏంటో అర్థం కావడం లేదు అని ప్రశ్నించారు.నోటీసులు గోడకు అంటించి పోయారు అధికారులు ఒక మాజీ ముఖ్యమంత్రి నీ అవమానిస్తున్నారు.అని ఆవేదన వ్యక్తం చేశారు.కేసీఆర్ కుటుంబాన్ని ఇబ్బందులు పెడుతున్నారు కుటుంబాలలో చిచ్చు పెట్టారు అని అన్నారు.ఎవరు మాట్లాడితే వారిపై కాంగ్రెస్ పార్టీ కేసులు నమోదు చేస్తున్నారు.ప్రజల కు ఇచ్చిన హామీలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారు అని కాంగ్రెస్ పాలన రజాకార్ల పాలన తలపిస్తుంది అని ఎద్దేవా చేశారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడిన వారికి గుణపాఠం చెప్పేరోజు వస్తుంది అని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.

## కేసీఆర్ గారికి నోటీసులు ఇవ్వడం అంటే..

- తెలంగాణ ప్రజలకు ఇవ్వటమే..!
- బీ ఆర్ యస్ సిద్దిపేట జిల్లా నాయకులు ముచపతి బాలయ్య..
- ఖబర్దార్ కాంగ్రెస్.. రేవంత్ రెడ్డి

మేకార్తి దినపత్రిక



తెలంగాణ కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయని వ్యక్తి కేసీఆర్ గారు.. అలాంటి వ్యక్తిని మీ రాజకీయ లబ్ధి కోసం, చిల్లర ప్రయోజనాల కోసం ఆయన వ్యక్తిత్వాన్ని ఆయన స్థాయిని పలుచన చేస్తాం అంటే మీ తరం కాదు.. ఆయన పేరు, ఆయన కీర్తి, ఆయన చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజల గుండెల్లో చెరగని ముద్రలా ఉంటుంది అని ఆయన అన్నారు. కేసీఆర్ ని టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమే స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసి, దశాబ్దకాలం పాటు తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపిన మహానేత కేసీఆర్ అలాంటి చరిత్రాత్మక నాయకుడిపై బురద చల్లాలని ప్రయత్నించడం సూర్యునిపై ఉమ్మి వేయడమే. ఇలాంటి చిల్లర పనులు మానుకోవాలని ప్రభుత్వానికి హెచ్చరించారు.

## బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థిని గెలిపించాలని కోరిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 01 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



జనగామ మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం ఉధృతంగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం జనగామ మునిసిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి బల్దే అంజలి-ఆంజనేయులు దంపతులను గెలిపించాలని కోరుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికి మద్దతు తెలుపుతూ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రధాత కెసిఆర్ గారిపై కేసులా.

- మరో ఉద్యమానికి శ్రీకారం కేసులపై నిరసన సెగ.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 01/02/26 మెదక్ జిల్లా నిజం పెట్ మండలం



ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించడంతో పాటు తెలంగాణ ను దేశంలోనే అభివృద్ధి సంక్షేమం లో ముందు వరుసలో నిలిపిన కెసిఆర్ గారిపై సిట్ పేరు మీద వేధింపులు చేయడంపై తెలంగాణ సమాజం జీర్ణించుకోలేకపోతుందని మండల బి ఆర్ ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కక్ష సాధింపు చర్యలకు వ్యతిరేకంగా నిజాంపేట మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన . సీఎం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మలను దహనం చేసి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.

## దుబ్బాక ముసిపాలిటీ 17 వార్డు అభివృద్ధి చేసి చూపిస్తా .

మెకార్తి దినపత్రిక ఫిబ్రవరి 01. సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ మండలం దుబ్బాక మున్సిపాలిటీ 17 వార్డు అభివృద్ధి కోసం ఎలక్షన్ లో కౌన్సిలర్ అభ్యర్థిగా నిలబడుతున్నాము అవినీతి లేని వాడుగా ఒక ప్రణాళిక తో అభివృద్ధి పనులను చేయాలని మీ ముందుకు వస్తున్నాము17 వార్డు ప్రజలకు శిరస్సు వంచి నమస్కారం. తెలియజేయడమే ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా ఎన్నడు కానిది ఇప్పుడు మీరు చెప్పినట్టు చేసి చూపిస్తా మంచైనా చెడైనా ఒక్క ఫోన్ కాల్ చేస్తే మీ ఇంటి ముందట వాలుతాను మీరూ మమ్మల్ని ఆశీర్వదించండి నేను మీ వడ్లకొండ సుభద్ర శ్రీధర్. ఎపుడు సదా మీ సేవకై.

## పేద కుటుంబానికి బహుజన మిత్రులు.ఆర్థికసాయం.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 1 సిద్దిపేట జిల్లా. ఇంచార్జీ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా అక్బర్పేట- భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన ఉల్లెంగల మహేష్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం బారిన పడి చనిపోయయాడు.చనిపోయిన మహేష్ కు ఇద్దరు చిన్న ఆడపిల్లలు ఉన్నారు.ఆ కుటుంబానికి పెద్ద దిక్కు ఐన మహేష్ చనిపోవడంతో, తల్లే అన్ని ఐ కూలీ పనిచేస్తూ పిల్లలను సాదే పరిస్థితి వచ్చింది.వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని ఊరి లో ఉన్న చాలా మంది యువకులు వారి కటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.బహుజన మిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించి చేయుతగా 50కేజీల బియ్యాన్ని సహాయంగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బహుజన మిత్రులు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు..

## సీట్ పేరు మీద కెసిఆర్ పై కేసుల

- కేసులపై నిరసన సెగ..
- రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 1 గంభీరావుపేట మండల రిపోర్టర్

టిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ సర్కార్ రాజకీయ వేధింపులు చేస్తుందని దానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త నిరసనకుటిఆర్ఎస్ పిలుపు ఇవ్వడంతో..గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన టిఆర్ఎస్ నాయకులు.ప్రాణాలను ప్రాణంగా పెట్టి తెలంగాణను సాధించిన కెసిఆర్ పై సీట్ పేరు మీదవేధింపులు చేయడంపై తెలంగాణ సమాజం జీర్ణించుకోలేక పోతుందని మండల టిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నకక్ష సాధింపు చర్యలకువ్యతిరేకంగా గంభీరావుపేట మండల కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసిప్రభుత్వ కక్ష సాధింపు చర్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు

## ఏఎస్ రావునగర్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

మేకార్తి దినపత్రిక

ఏఎస్ రావునగర్ రాధిక చౌరస్తాలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమై ప్రజా ఆగ్రహాన్ని తప్పించుకునేందుకు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుందని తీవ్రంగా మండిపడ్డారు. సిట్ విచారణల పేరిట తెలంగాణ ఉద్యమ నేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును, ఆయన కుటుంబాన్ని వేధించడం కాంగ్రెస్ సర్కారు చేస్తున్న కుట్రగా అభివర్ణించారు. ఈ కక్ష రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు.

## పేద కుటుంబానికి బహుజన మిత్రులు.ఆర్థికసాయం.

మేకార్తి దినపత్రిక ఫిబ్రవరి 1 సిద్దిపేట జిల్లా. ఇంచార్జీ పాపని స్వామి ప్రతినిధి.



సిద్దిపేట జిల్లా అక్బర్పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన ఉల్లెంగల మహేష్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యం బారిన పడి చనిపోయయాడు.చనిపోయిన మహేష్ కు ఇద్దరు చిన్న ఆడపిల్లలు ఉన్నారు.ఆ కుటుంబానికి పెద్ద దిక్కు ఐన మహేష్ చనిపోవడంతో, తల్లే అన్ని ఐ కూలీ పనిచేస్తూ పిల్లలను సాదే పరిస్థితి వచ్చింది.వారి కుటుంబ పరిస్థితిని తెలుసుకొని ఊరి లో ఉన్న చాలా మంది యువకులు వారి కటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది.బహుజన మిత్రులు వారి కుటుంబాన్ని పరామర్శించి చేయుతగా 50కేజీల బియ్యాన్ని సహాయంగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బహుజన మిత్రులు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు..

# శాంతిభద్రతల పరిరక్షణలో అలుపెరగని సేవలు

# పోలీసు అధికారులకు ఘన వీడ్కోలు సన్మానం..

**- అంకితభావానికి నిదర్శనం 40 ఏళ్ల పోలీస్ సేవకు సగౌరవ వందనం.**



మేకార్తి దినపత్రిక

రిటైర్మెంట్ తర్వాత ఆరోగ్యమే మహాభాగ్యం: పదవీ విరమణ పొందిన అధికారులకు కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ సన్మానం.పోలీసు వ్యవస్థలో సుదీర్ఘ ప్రస్థానం ముగ్గురు అధికారుల పదవీ విరమణ వేడుక. కామారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో పదవీ విరమణ పొందిన ముగ్గురు పోలీసు అధికారులకు ఘన వీడ్కోలు సభ నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుదీర్ఘ కాలం పాటు శాఖకు విశిష్ట సేవలు అందించిన ప్రభాకర్ రెడ్డి ఏఎస్ఐ, మాచారెడ్డి కలదర్ రాజు ఏఎస్ఐ, రామారెడ్డి, మరియు దాసరథ్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గార్లను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ. సుమారు 35 నుండి 40 సంవత్సరాల పాటు పోలీసు శాఖలో క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేసి శనివారం పదవీ విరమణ పొందడం అభినందనీయమని కొనియాడారు. 1985, 1989 బ్యాచ్‌లకు చెందిన వీరు ఉమ్మడి జిల్లాలో కానిస్టేబుళ్లుగా చేరి, శాంతిభద్రతల పరిరక్షణలో తమ వంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తుచేశారు. ముఖ్యంగా దాసరథ్ 41 ఏళ్ల పాటు సుదీర్ఘ సేవలు అందించడం విశేషమని పేర్కొన్నారు.పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని ఆయన ఆకాంక్షించారు. ఆరోగ్యకరమైన అలవాట్లు, రోజువారీ వ్యాయామం ద్వారా శారీరక, మానసిక దృఢత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. పదవీ విరమణ పొందిన అధికారులకు అందవలసిన అన్ని ప్రభుత్వ ప్రయోజనాలు భవిష్యత్తులో సకాలంలో అందేలా చూస్తామని, పోలీసు శాఖ తెలిపారు.

# ఇంటింటి ప్రచారం షురూ

మేకార్తి దినపత్రిక



సదాశివపేట పట్టణంలో 10 వ వార్డు బి ఆర్ యస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి సాతని శ్రీశైలం శనివారంనాడు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం శ్రీశైలం మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో గురునగర్ కాలనీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తూ కాలనిలో ప్రతి ఇంటి ముందు నూతన సీసీ రోడ్లు,డ్రైనేజీలు విధి దీపల లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి చూపించాను. ఇక ముందు కూడా మన కాలనీని పట్టణంలోనే 10 వ వార్డును ఇంకా అభివృద్ధిలో ముందుండే విధంగా చూస్తానని హామీ ఇస్తున్నాను,కావున మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీలోని ప్రజలు బి ఆర్ యస్ నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన 11వ వార్డు బిఆర్ఎస్ నాయకులు బిర్లా శంకర్

మేకార్తి దినపత్రిక



మున్సిపల్ పరిధిలోని 11వ వార్డుకు చెందిన పూల బోయిన వినయ్ అనారోగ్యంతో మృతిచెందడంతో విషయం తెలుసుకున్న 11వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి లత బీర్ల శంకర్ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. శనివారం మృతుడి ఇంటికి వెళ్లి మృతుడి తల్లి సుజాతను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి తోచిన విధంగా ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ తరఫున అండగా ఉంటామని ఆమెకు భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు బాయికాడి నర్సింలు కాలనీవాసులు ఉన్నారు

## తొమ్మిదో వార్డులు జోరందుదుకున్న ఎన్నికల ప్రచారం ప్రచారంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి మీనా సునీల్ కుమార్

మేకార్తి దినపత్రిక



జోరుగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం ఆందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో(9) వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తుపాకుల మీనా సునీల్ కుమార్ అవార్డు ప్రజలను ఇంటింటికి వెళ్లి వారిని కలిసి ప్రభుత్వం చేస్తున్నటువంటి పనులను వివరిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖడసైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రివర్యులు ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో ముందుకు కొనసాగిస్తున్న సంగతి మీ అందరికీ తెలిసిందే ఆయన దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క సమస్యలను పరిష్కరిస్తూ ఇంకా ఏమి సమస్యలు ఉన్న ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీకి ఎన్నో నిధులు కావాలన్నా తీసుకోరావడానికి ఆయన పనులు చేయడానికి సిద్ధంగా ఉన్నారు.వారు చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరిగింది.పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తే కాలనీ తో పాటు ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ లో ఉన్న (20) వార్డులు డెవలప్మెంట్ అవుతుందని ప్రతి గడపగడపకు తిరుగుతూ ఓటర్లకు వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం ముందుకు కొనసాగింది.ఈ కార్యక్రమంలో:- కాంగ్రెస్ పార్టీ నాయకులు తుపాకుల సునీల్ కుమార్,కన్నా అనిల్ రాజ్,అప్సర్,బాబా, రెడ్డిపల్లి శ్రీనివాస్, సుధాకర్,రామచందర్, ప్రమీల,మంజు,వినోద, గౌస్య మరియు కాలనీ చెందిన ముఖ్యులు పాల్గొన్నారు.

## సింహం గర్జన - ప్రజా గొంతుకపై దాడి చేస్తే ఖబడ్దార్!

మేకార్తి దినపత్రిక

**"ప్రశ్నించే గొంతుకపై కుట్రలు చేస్తే.. ప్రజా క్షేత్రంలోనే పాతరేస్తాం!"**



తెలంగాణ గడ్డపై అన్యాయాన్ని ఎదిరిస్తూ, ప్రజల గుండె చప్పుడుగా మారిన తీన్మార్ మల్లన్న గారిపై కాంగ్రెస్ నాయకులు, జానారెడ్డి గారు చేస్తున్న అసత్య ఆరోపణలు వారి పతనానికి పరాకాష్ట. ఈ కుట్రపూరిత రాజకీయాలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా రమేష్ యాదవ్ హెచ్చరిస్తున్నాను.

మా హెచ్చరిక ఇదే: అధికార మదం వద్దు: అధికారంలో ఉన్నామన్న అహంకారంతో ప్రజా గొంతుకను నొక్కాలని చూస్తే, అదే ప్రజలు మిమ్మల్ని గద్దె దించడం ఖాయం. నైతికత లేని రాజకీయాలు: దశాబ్దాల కాలం పదవులు అనుభవించి, ప్రజలకు ఏం చేశారో చెప్పలేని మీరు.. నిస్వార్థంగా పోరాడే వ్యక్తిపై విమర్శలు చేస్తారా? ఇది మీ అసమర్థతకు నిదర్శనం.?మల్లన్న ఒక వ్యక్తి కాదు.. ఒక సైన్యం: మల్లన్న గారిపై చేస్తున్న ప్రతి విమర్శా.. తెలంగాణ ఆత్మగౌరవంపై చేస్తున్న దాడి. ఈ దాడిని తిప్పికొట్టే బాధ్యత మాది.?అరేయ్ చెంచాగాళ్లారా..నాయకులను దేవుళ్లుగా కొలిచే మీ బానిస బతుకులు మార్చుకోండి. విమర్శలు ఆపకపోతే, మీ అవినీతి చిట్టాలను, మీ అసలు రంగును ఊరూరా ఎండగడతాం. రాజకీయాల్లో విలువల గురించి మాట్లాడే హక్కు మీకు లేదు.జై తెలంగాణ! జై రాజ్యాధికార పార్టీ!!ఇట్లు,రమేష్ యాదవ్ రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ "మల్లన్న అంటే ప్రశ్న.. ఆ ప్రశ్నను ఆపడం మీ తరం కాదు!

# కార్యకర్తలకు జగ్గారెడ్డి హిత బోధ ప్రజల వద్దకు వెళ్ళండి

**- ప్రజల పాలన అభివృద్ధి వివరించాలి**
**- టి పి సిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



మేకార్తి దినపత్రిక

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడమే మీ ముందున్న తొలి బాధ్యత.రెండు మున్సిపాలిటీలల్లో కాంగ్రెస్ జెండా ఎగరావేయాలి కార్యకర్తలకు సూచించారు. అభ్యర్థులు గెలిపించి మీ బస్తీ సమస్యలు, తెలుపండి. గెలిచిన తరువతా మీ పనులు నాకు చెప్పండి... రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి పరిష్కారం చేయించడానికి నేను సిద్ధంగా ఉన్నాను. నన్ను కేవలం ప్రచారానికి మాత్రమే పిలవకండి... మీ కష్టాలు చెప్పుకునే వేదికగా నన్ను ఉపయోగించుకోండి.మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో నిలిచింది అంటే, ప్రజలకు జవాబుదారీ పాలన ఇచ్చినందువల్లే. మేం మాటల ప్రభుత్వం కాదు... పని చేసే ప్రభుత్వం. కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఈ నిజాన్ని ప్రజలకు చెప్పాలి. పార్టీ కోసం కాదు... ప్రజల కోసం పోరాడే శక్తి కాంగ్రెస్‌దే."అని టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కార్యకర్తలకు హితవు పలికారు.

# రాజకీయం అంటే గాంధీ నోటు కాదు..! మన హక్కు..

**- ఆశీర్వదించి ఒక అవకాశం ఇవ్వండి**
**- 11వ వార్డు స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థి మాదరి విజయ**


మేకార్తి దినపత్రిక



ఎన్నికలు వచ్చాయి అంటే చాలు.. రాజకీయ నాయకులకు సాధారణ ప్రజానికం అప్పుడు గుర్తుకొస్తారని జోగిపేట మున్సిపల్ పరిధిలోని 11వ వార్డుకు చెందిన మాదరి విజయ అన్నారు. కావున ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్లలో మహిళలకు 50 శాతం కల్పించడం ఎంతో సంతోషదాయకం అన్నారు. ఎన్నికల అ ప్పుడు కనిపించిన రాజకీయ నాయకుడు మళ్ళీ ఎన్నికల అప్పుడే కనిపిస్తాడు ఇది వాస్తవం.! అందుకే "భరత్ అనే నేను"సినిమా తరహాలో ప్రజల వద్దనే పాలన అనే విధంగా గ్రామ వార్డుల వద్ద పాలన అనేది మనం తీసుకురావాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని అన్నారు. ఎన్నికలు వచ్చాయంటే చాలు మేమున్నాం ఏది కావాలంటే అది చేస్తాం అంటూ మాయమాటలతో గెలిచి కనపడిన దాఖలాలు ఉండవు.! దీంతో ఆమె ఒక నిర్ణయం తీసుకుంది. ఆందోల్ జోగిపేట మున్సిపల్ నామినేషన్ ప్రక్రియ శుక్రవారం చివరి రోజు కావడంతో ఆమె 11 వార్డు స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. వార్డు ప్రజలందరూ నన్ను మీ ఇంటి బిడ్డగా ఆదరించి గెలిపిస్తే మీ సమస్యలతో పాటు అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె అన్నారు.

# జిల్లాలో 30 యాక్ట్ అమలు జిల్లా ఎస్పీ యం రాజేష్ చంద్ర..

మేకార్తి దినపత్రిక



జిల్లా లో 30, 30ఎ పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు జిల్లా.ఎస్పీ.యం. రాజేష్ చంద్ర తెలిపారు.కామారెడ్డి జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు ఫిబ్రవరి 1వ నుండి 28 వరకు జిల్లా వ్యాప్తం గా 30,30ఎ పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా 4 మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున, ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా, సామాజిక మాధ్యమాలలో పోస్టులు పేటిన చట్ట రిత్యా కఠిన చర్యలు తప్పవని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి కఠినంగా అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ అన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్లోని పార్లమెంట్ పరిధిలోనిలోని అన్ని నియోజకవర్గలలో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు

మేకార్తి దినపత్రిక



గాంధీ భవన్ లో అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జహీరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని అన్ని మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా మంత్రులు దామోదర్ రాజనర్సింహ , అజారుద్దీన్ గార్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో వీూ సురేష్ షెట్కార్ , పార్లమెంట్ పరిధి లోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల శాసన సభ్యులు డా . సంజీవ రెడ్డి , మదన్ మోహన్ రావు , తోట లక్ష్మి కాంతారావు , ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ , మాజీ మంత్రి చంద్రశేఖర్, ౢ+××జ చైర్ పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి , సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి , నియోజక వర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి లు పాల్గోన్నారు .

# లింబూర్ గ్రామ పౌర హక్కుల దినోత్సవం..

మేకార్తి దినపత్రిక

కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలంలోనే లింబూర్ గ్రామంలో ఎస్సీ కాలనీలో గల అంగన్వాడి కేంద్రం వద్ద పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య అధికారులు, సామాజిక నాయకులు పాల్గొని పౌర హక్కులు, సామాజిక సమానత్వం, రాజ్యాంగ విలువలపై ప్రాధాన్యతతో ప్రసంగించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.పిల్లల భవిష్యత్తు భద్రంగా ఉండాలంటే విద్యతో పాటు హక్కులపై అవగాహన చాలా అవసరమని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, వర్గాల హక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించ బడినవని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు. సమాజంలో పెద్దలు, చిన్నవారు, మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ గౌరవించే సంస్కారం పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మహిళల పట్ల గౌరవం, పిల్లల పట్ల సంరక్షణ, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణతోనే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడుతుందని పేర్కొన్నారు. సివిల్ రైట్స్ డే కార్యక్రమం కేవలం ఒక వేడుకగా కాకుండా, సమాజంలో చైతన్యం తీసుకు వచ్చే వేదికగా నిలిచింది. ఎస్సీ,ఎస్టీ, వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు



ఆచరణలో అమలవ్వాలంటే ఇలాంటి అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని ఈ సభ స్పష్టం చేసింది. అధికార యంత్రాంగం, సామాజిక సంఘాలు, ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తేనే సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్న సందేశాన్ని ఈ కార్యక్రమం బలంగా ఇచ్చింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పెద్దలందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ ఆర్.ఐ, సాయి బాబా, గ్రామ సర్పంచ్ సుజాత శివారెడ్డి, ఉప సర్పంచ్ మానేవార్ సంతోష్, విఆర్ఓ రవి,గ్రామ పంచాయతీ సెక్రెటరీ శశిధర్, అంగన్వాడి టీచర్,గ్రామ ప్రజాలు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 3 వ అఖండ హరినామ్ సప్త కార్యక్రమం..

మేకార్తి దినపత్రిక



జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండలం లో నీ అంతాపూర్ గ్రామ అఖండ హరినామ్ సప్త కార్యక్రమం లో మహారాజ్ కి పూల మాల తో సత్కారించిన అంతాపూర్ గ్రామ బి.ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షుడు వాగుమరే మారుతి 3వ రోజు కీర్తన సేవలో బాగంగా వినోదాచార్య: భౌసాహెబ్ మహారాజ్ పన్వాల్కర్ అలంది కి గ్రామం తరపున మర్యాద పూర్వకంగా సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాకు అవకాశాన్ని ఇచ్చిన గ్రామ పెద్దలకు ప్రజలకు భజన మండలి సభ్యుల రుణపడి ఉంటానని తెలిపారు.

# కేసీఆర్‌కు నోటీసులు ప్రతీకార రాజకీయాలకు పరాకాష్ట..

- బి.ఆర్.ఎస్. పార్టీ మద్నూర్ మండల యువ నాయకులు వాగుమరే మారుతి
- కేసీఆర్ కుటుంబం పై అక్రమ కేసులతో రేవంత్ పైశాచిక ఆనందం
- కేసీఆర్ గొప్ప విజనరీ, రేవంత్ చిప్పకూడు తిన్న ప్రిజనరీ
- కేసీఆర్ దేశాన్నే కదిలించిన గొప్ప ఉద్యమ నేత, తెలంగాణ జాతిపిత
- ఇచ్చిన హామీలు అమలు చేయలేని చేత కాని దద్దమ్మ కాంగ్రెస్
- వైఫల్యాల నుచి ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ డైవర్షన్ పోలిటిక్స్
- ఇందులోభాగంగానే తలతోకలేని ఫోన్ ట్యాపింగ్ కేసు
- ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ నీడను కూడా తాకలేరు
- కేసీఆర్ జోలికొస్తే తెలంగాణ నిప్పుల గుండమే
- రేవంత్ రెడ్డే తెలంగాణ చివరి కాంగ్రెస్ ముఖ్యమంత్రి
- బీఆర్ఎస్ మద్నూర్ మండల యువ నాయకులు వాగుమరే మారుతి

మేకార్తి దినపత్రిక
సీఎం రేవంత్ రెడ్డి విచారణల పేరుతో ప్రతీకార రాజకీయా లకు తెరతీశారని బీఆర్ఎస్ జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల బి.ఆర్.ఎస్. పార్టీ యువ నాయకులు వాగుమరే మారుతి ఆరోపించారు. ఇందులోభాగంగాగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ను విచారణకు రావాలని నోటీసుల మీద నోటీసులు జారీ చేయిస్తూ శాడిజాన్ని ప్రదర్శిస్తున్న రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందుతున్నారని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేయలేని చేత కాని దద్దమ్మ కాంగ్రెస్ అని ఆయన దుయ్యబట్టారు.వైఫల్యాల నుచి ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ డైవర్షన్ పోలిటిక్స్ చేస్తున్నారని ఆయన డిపడ్డారు.ఇందులోభాగంగానే తలతోకలేని ఫోన్ ట్యాపింగ్ కేసు అని ఆయన విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో లబ్దిపొందేందుకు కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నదని ఆయన ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే కేసీఆర్ కు సిట్ పేరుతో నోటీసులు జారీ చేశారని ఆయన పేర్కొన్నారు. విచారణకు సహకరిస్తానని, సిట్ బృందం ఎర్రవల్లి లోని తన ఫార్మ్ హౌస్ కి వచ్చి విచారించాలని కేసీఆర్ అభ్యర్థించినా పరిగణనలోకి తీసుకోకుండా హైదరాబాద్ లోనే విచారణకు రావాలని మళ్లీ నోటీసులు జారీ చేయడం వెనుక కుట్రకోణం దాగిఉందని వాగుమారే మారుతి ఆరోపించారు. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అనే మొక్కవోని సంకల్పంతో సుదీర్ఘ ఉద్యమం చేసి తెలంగాణను సాధించిన మహానాయకుడు కేసీఆర్ అని ఆయన గుర్తుచేశారు. కేసీఆర్ దేశాన్నే కదిలించిన గొప్ప ఉద్యమ నేత, తెలంగాణ జాతిపిత అని కొనియాడారు. తెలంగాణను పదేళ్ల తన పాలనతో ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని ఆయన అన్నారు. సబ్బండ వర్గాలను కడుపులో పెట్టుకుని, రాష్ట్రాన్ని చంటి బిడ్డలా చూసుకుంటూ సాగునీటి విప్లవం, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతుబంధు, రైతు బీమా, దళితబంధు వంటి పథకాలతో తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లిన కేసీఆర్ దేశం గర్వపడే గొప్ప ముందుచూపున్న లీడర్ అని వాగుమరే మారుతి అభివర్ణించారు. ఇలాంటి గొప్పనేతకు సిట్ నోటీసులు ఏంటని ఆయన మండిపడ్డారు.అబద్ధాల పునాదులపై పేక్ హామీలతో ప్రజను మభ్యపెట్టి రేవంత్ రెడ్డి దొడ్డిదారిన అధికారంలోకి వచ్చారన్నారు. ఏ రెండేళ్లలోనే ప్రజల నోట్లో మట్టి కొట్టి, ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు, ఇప్పుడు విచారణల పేరుతో కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం అత్యంత దుర్మార్గమైన కక్షసాధింపు రాజకీయానికి నిదర్శనమని వాగుమరే మారుతి నిప్పులు చెరిగారు. ఇది విచారణ కాదు, ఇది ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న రేవంత్ రెడ్డి రాక్షస రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం అని ఆయన తెలిపారు. ఓటుకు నోటు కేసులో పట్టుబడి చిప్పకూడు తిన్న రేవంత్ రెడ్డి ఒక ప్రిజనరీ అని, తన దార్శనిక పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టిన కేసీఆర్ ఒక విజనరీ అని ఆయన వ్యాఖ్యానించారు. తాను జైలు పాలయ్యాను కాబట్టి కేసీఆర్ ను కూడా జైలులో పెట్టాలన్న దుష్ట



తలంపుతో రేవంత్ రెడ్డి ఉన్నారన్నారు. రేవంత్ రెడ్డి ఎన్ని విష రాజకీయాలు చేసినా తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచి గొప్ప నేతగా విలసిల్లుతున్న కేసీఆర్ నీడను కూడా తాకలేరని వాగుమరే మారుతి స్పష్టం చేశారు. నోటీసులతో, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపేయలేరని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానిస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆయన హెచ్చరించారు. కేసీఆర్ ను టచ్ చేస్తే తెలంగాణ అగ్నిగుండంలా మారి ఆ నిప్పుల సెగకు కాంగ్రెస్ పార్టీ మాడి మసై పోతుందన్నారు. గతంలో కేసీఆర్ తో గోక్కున్నోళ్లు ఎవరూ బాగుపడలేదన్న విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకోవాలన్నారు. కేసీఆర్ పై, ఆయన కుటుంబంపై పగ పెంచుకొని రాక్షస పాలనతో పైశాచిక ఆనందం పొందుతున్న రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర చివరి కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా హీనమైన చరిత్ర మూటగట్టుకోవడం ఖాయమన్నారు.ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా ఈ అన్యాయ పాలనపై పోరాటం కొనసాగిస్తామని వాగుమరే మారుతి స్పష్టం చేశారు.

# ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న ఆధార్ పార్టీ అభ్యర్థులు



- డబ్బు ఇవ్వం డబ్బు తీసుకోం ప్రజా సమస్యలే ముఖ్యం
- గెలుపే లక్ష్యంగా ఆధార్ పార్టీ అభ్యర్థులు. జిల్లా అధ్యక్షులు కేశవ గౌడ్
- భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఆధార్ పార్టీ అభ్యర్థులు జోరు
- ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న రాయల దంపతులు







మేకార్తి దినపత్రిక
అశ్వరావుపేట: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్ మున్సిపాలిటీలలో ఆధార్ పార్టీ అభ్యర్థుల జోరు పెరిగింది. డబ్బు ఇవ్వం డబ్బు తీసుకో ప్రజా సమస్యలే ముఖ్యమంత్రి ప్రజల వద్దకు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న ఆధార్ పార్టీ అభ్యర్థులు అశ్వరావుపేటలో మొట్టమొదటిసారిగా మున్సిపల్ ఎన్నికల్లో ఆధార్ పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పరుగులు పెడుతున్నారు. ఆధార్ పార్టీ అలయన్స్ ఆఫ్ డెమోక్రటీస్ రిఫార్మసీ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ ఈడ శేషగిరిరావు ఆదేశాల మేరకు కంటే కేశవ్ గౌడ్ భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్ అశ్వరావుపేట మున్సిపాలిటీలలో అభ్యర్థులను గెలిపించే దిశగా అడుగులు వేస్తున్నారు జిల్లావ్యాప్తంగా 25 మంది ఆధార్ పార్టీ నుండి పోటీలో ఉన్నారని దగ్గర ఉండి ఇంటింటి ప్రచారంలో అభ్యర్థులతో పాల్గొంటున్నారు. అశ్వరావుపేట చైర్పర్సన్ అభ్యర్థిగా కరిష్మా మాట్లాడుతూ ఎన్నో రాజకీయ పార్టీలు వచ్చాయి కానీ అశ్వరావుపేట మాత్రం అభివృద్ధి చెందలేదని ఆస్తులు కూడా పెట్టుకున్నారు తప్ప ఎటువంటి అభివృద్ధి జరగలేదని పేదవాడు పేదవాడుగానే మిగిలిపోయాడని ప్రజా సేవే లక్ష్యంగా ఆధార్ పార్టీ నుండి ప్రజాసేవ చేయడం కొరకు మాత్రమే మున్సిపల్ ఎన్నికలలో మీ ముందుకు వస్తున్నామని ఆదరించి మీ ఇంటి బిడ్డగా గెలిపించి గెలిపించగలరని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను వేడుకుంటున్న చైర్పర్సన్ అభ్యర్థి కరిష్మా.13 వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న రాయల పోలయ్య వార్డులో ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు 21వ వార్డు నుండి రాయల సుహాసిని ప్రచారంలో ముందు నిలిచి ప్రత్యర్థి గుండెల్లో గుబులు పుట్టిస్తున్నారు. ప్రత్యర్థుల గుండెల్లో గుబులు పుట్టిస్తున్న రాయల దంపతులు. గెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న రాయల దంపతులు. ఈ సందర్భంగా రాయల దంపతులు మాట్లాడుతూ మేము పేదవారేమని పేదల కష్టాలు ఏంటో మాకు తెలుసు అని మేము ఎవరికీ డబ్బులు ఇవ్వమని గెలిచాక డబ్బులు తీసుకోమని ప్రజాసేవయే మాకు ముఖ్యమని మొట్టమొదటి అశ్వరావుపేట మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో రాయల దంపతులను గెలిపించాలని 13వ 21వ వార్డు ప్రజలను కోరుతున్న రాయల దంపతులు. అశ్వరావుపేట 11వ వార్డు కౌన్సిలర్ గా పటాన్ రహీం పాషాసమానంగా పోటీలో ఉన్నారు గెలుపు ఓటములు ఎలా ఉన్నా అశ్వరావుపేటలో ఓటర్లు ఆలోచించి ఆధార్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తారని వేడుకుంటున్న అశ్వరావుపేట ఆధార్ పార్టీ చైర్పర్సన్ అభ్యర్థి కరిష్మా.

# విద్యార్థుల్లో నేల ఆరోగ్యంపై చైతన్యం

- గీసుగొండ మోడల్ స్కూల్‌ను కేంద్ర ప్రభుత్వ ఎంపిక

మేకార్తి దినపత్రిక
పాఠశాల స్థాయి నుంచే నేల సంరక్షణపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్‌లో భాగంగా గీసుగొండ మండలంలోని టీఎస్ఎంఎస్ వంచనగిరి (మోడల్ స్కూల్) ఎంపికైంది. 2025–26 విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా 5,000 పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని అమలు చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారి పి. హరి ప్రసాద్ బాబు తెలిపారు. వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ (డిఎడఎఫ్డబ్ల్యూ), పాఠశాల విద్య, అక్షరాస్యత విభాగం (డిఎస్ఈఎల్) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ ద్వారా విద్యార్థుల్లో స్థిరమైన వ్యవసాయ పద్ధతులు, నేల ఆరోగ్యం ప్రాముఖ్యతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. తెలంగాణకు 292 పాఠశాలల లక్ష్యం కేటాయించగా, వరంగల్ జిల్లాలో గీసుగొండ మోడల్ స్కూల్ ఎంపిక కావడం విశేషమన్నారు. కార్యక్రమంలో భాగంగా 7, 8, 9, 11వ తరగతులకు చెందిన 50 మంది విద్యార్థులను ఐదు బ్యాచ్‌లుగా విభజించి ఎస్.ఎచ్.సి పోర్టల్‌లో నమోదు చేయనున్నారు. సైన్స్ టీచర్ ఆధ్వర్యంలో 'సాయిల్ హెల్త్ కార్డు' యాప్ ద్వారా సమీప రైతు పొలాల నుంచి మట్టి నమూనాలు సేకరించి, మట్టి పరీక్ష, ఎరువుల సిఫార్సు (ఎస్టిఎఫ్ఆర్) కిట్‌తో విశ్లేషణ చేసి ఫలితాలను పోర్టల్‌లో నమోదు చేస్తారు. మట్టి నాణ్యత



ఆధారంగా ఆరు రకాల పంటలకు అవసరమైన ఎరువుల సిఫార్సులతో కార్డులు తయారుచేసి రైతులకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా మామూనూరు కేవీకే శాస్త్రవేత్త ఆర్. హర్ష వర్ధన్ రెడ్డి మట్టి నమూనాల సేకరణ విధానాన్ని ప్రాక్టికల్‌గా వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారి ప్రియాంక ఎస్టిఎఫ్ఆర్ కిట్ వినియోగం, ఫలితాల నమోదు విధానాన్ని చూపించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బి. సునీత, సైన్స్ టీచర్ బి. సుకధా సహా 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు.పి. హరి ప్రసాద్ బాబు, మండల వ్యవసాయ అధికారి, గీసుగొండ

# అన్ని మండలాల ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించిన చందర్ నాయక్..

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు శనివారం జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. చందర్ నాయక్ జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మండలాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా విడుదలైన నిధులకు సంబంధించిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవోలకు సూచించారు.రాబోయే వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగునీటి సమస్య తలెత్తకుండా, అత్యవసర అవసరమున్న ప్రాంతాల్లో తక్షణమే నిధులు కేటాయించి పనులు చేపట్టాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుపై సమీక్ష నిర్వహించి, ప్రగతిలో ఉన్న గృహ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సూచించారు.ప్రభుత్వ పథకాలు నిర్ణీత కాలంలో ప్రజలకు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

# ఎంపీడీవోల అసోసియేషన్ ఆధ్వర్యంలో అధికారులకు ఘనంగా పదవి విరమణ సన్మానం..

మేకార్తి దినపత్రిక



కామారెడ్డి జిల్లాలో శనివారం పదవి విరమణ చేస్తున్న తాడ్వాయి ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ పిట్లం ఎంపీడీవో ఎన్.రఘు జిల్లా పరిషత్ పర్యవేక్షకురాలు విజయలక్ష్మి లకు కామారెడ్డి జిల్లా ఎంపీడీవోల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా పదవి విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి (సి.ఈ.ఓ.)బి. చందర్ హాజరై, పదవి విరమణ పొందుతున్న అధికారులను సత్కరించి, వారి సేవలను కొనియాడారు.ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎంపీటీవో అసోసియేషన్ అధ్యక్షులు సంతోష్ కుమార్ ఎంపీడీవో సదాశివ నగర్, ప్రధాన కార్యదర్శి గోపి బాబు (మాచారెడ్డి), అలాగే జిల్లాలో పనిచేస్తున్న 25 మండలాల ఎంపీడీవోలు, జిల్లా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కృష్ణాజివాడి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ గర్భ గుడిలో విశిష్టమైన లక్ష్మీ గణపతి మూర్తి..

మేకార్తి దినపత్రిక
కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలోని కృష్ణాజివాడి గ్రామంలో గల శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి గర్భగుడి ముందు కొలువుదీరిన శ్రీ మహాగణపతి లోకంలో మానవులంతా వివాహమైన తర్వాత తన భార్యను గౌరవంగా అనురాగంగా చూసుకోవాలనె ఉపదేశాన్ని చేయునట్లు తను ఉభయ దీవెరు లైన సిద్ది లక్ష్మి- బుద్ధి లక్ష్మి భుజాలపై



చేతులుంచి, అత్యంత ప్రేమగా అనురాగంగా కొలువుతీరిన మూర్తిని దర్శించిన భక్తులకు మానసిక ఆనందము పెండ్లి అయిన దంపతుల మధ్య అనురాగము, పెండ్లి కావలసిన యువతి- యువకులకు వివాహ సిద్ధి కలుగును. అరుదైన ఈ సిద్ధి బుద్ధి సమేత అనురాగ మహాది గణపతి మూర్తివి ప్రతి భక్తుడు తప్పక దర్శించాలని ప్రముఖ వేద పండితులు శ్రీ గంగావరం ఆంజనేయ శర్మ,, ఆలయ కమిటీ సభ్యులు, గుడి అర్చకులు చంద్రమౌళి తెలిపారు.

# తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండో పిరమిడ్

- ఆర్మూర్ నవనాదసిద్ధిలగుట్ట

మేకార్తి దినపత్రిక
ఆర్మూర్ లో సుప్రసిద్ధ దేవస్థానం సిద్దులగుట్ట ఆర్మూర్ వద్ద నిర్మించిన తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద రెండవ పిరమిడ్ నవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యానమహ శక్తి క్షేత్రం యొక్క నూతన సంవత్సర క్యాలెండర్లను కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు కేదార



నంద స్వాముల వారి చేతుల మీదుగా ఈరోజు ఆవిష్కరించడం జరిగింది. ప్రతిరోజు ప్రతి ఒక్కరు ధ్యానం చేయాలని శాకాహారం భుజించాలని శాకాహారమే మానవుల కు శ్రేయస్కరమని ధ్యానం చేసి జ్ఞానం పొందాలని సమస్త మానవాళికి తెలియపరచడం కొరకు ఈ నూతన సంవత్సర క్యాలెండర్లను చేయించడం జరిగిందని పి ఎస్ ఎస్ ఎం నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ సాయికృష్ణ రెడ్డి. ఈ సందర్భంగా తెలిపారు.ఈ క్యాలెండర్ లో ఆవిష్కరణ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా పిఎస్ఎస్ఎమ్ కమిటీ సభ్యులు శ్రీ సుఖాల లక్ష్మణ్, సబ్బాని సుదర్శన్,గురడి దేవదాస్, వెంకట్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# గీసుకొండలో పౌర హక్కుల దినోత్సవం ఘనంగా

**యువతకు చైతన్యం చెడు అలవాట్ల నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని సర్పంచ్ హామీ**

మేకార్తి దినపత్రిక



గీసుకొండ గ్రామంలోని ఎస్సీ కాలనీలో అంగన్వాడీ సబ్ సెంటర్ వద్ద పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన సభ ఘనంగా జరిగింది. నూతన సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డిప్యూటీ తహసిల్దార్ వీందర్ రావు, ఎంఆర్పీఎస్-టీఎస్ రాష్ట్ర నాయకులు, వరంగల్ జిల్లా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ ఢ మానిటరింగ్ కమిటీ సభ్యుడు 'దళిత రత్న' నమిండ్ల చిన్నస్వామి, ఉపసర్పంచ్ కోట ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి పి. రాజేంద్రప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. సర్పంచ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన "బోధించు--సమీకరించు--పోరాడు" నినాదం సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. గ్రామంలో గంజాయి, డ్రగ్స్, గుడుంబా వంటి చెడు అలవాట్ల వల్ల 17-30 ఏళ్ల యువత దారి తప్పుతోందని ఆందోళన వ్యక్తం చేసి, వారిని సరైన మార్గంలో నడిపించేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఉపసర్పంచ్ కోట ప్రమోద్ మాట్లాడుతూ రిజర్వేషన్ల ద్వారా సమాన అవకాశాలు లభించాయని, విద్యతోనే ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని చెప్పారు. దళిత రత్న నమిండ్ల చిన్నస్వామి పౌర హక్కుల కార్యక్రమాలు ప్రజా కూడళ్లలో కూడా నిర్వహించాలని, కుల భేదాలు మరిచి ఐక్యతతో ముందుకు సాగితేనే గ్రామాభివృద్ధి సాధ్యమని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డబ్ల్యూఓ హరిత, వార్డు సభ్యులు పసుల యుగేందర్, దౌడు చిన్న జ్యోతి, దౌడు ఎలీషా, దౌడు సారిక, మాజీ సొసైటీ డైరెక్టర్ దౌడు సునీల్, మాజీ వార్డు మెంబర్ దౌడు రాజేష్, గ్రామ కరోబార్ ఎం.డి. అలీ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల ఆరోగ్యం, విద్య, పోషణపై వివరాలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# చెరువును కాపాడాలని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు

**- పర్యావరణ సమస్యలు వస్తాయని ఆందోళన**

మేకార్తి దినపత్రిక




నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణ పరిధిలోని మురుగునీరు లింగోటం చెరువుకుంటలోకి చేరకుండా చూడాలని కోరుతూ లింగోటం గ్రామస్తులు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. లింగోటం గ్రామానికి ప్రధాన నీటి వనరైన చెరువులోకి డ్రైనేజీ నీరు వదలడం సరికాదని వాటి వల్ల పర్యావరణ సమస్యలు వస్తాయని మరియు పంట పొలాలకు కూడా నష్టం వాటిల్లుతుందని ఆందోళన చెందుతున్నారు. డ్రైనేజీ వాటర్ చెరువులోకి రావడం వల్ల కలుషితం అవుతుందని తద్వారా గ్రామస్తులకు వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పనులను వెంటనే ఆపేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాగునీరు మరియు పశువుల దాహార్తి తీర్చే చెరువును విషపూరితం కాకుండా తక్షణమే చేపట్టిన పనులను నిలిపివేయాలని గ్రామస్తులు కోరారు. వినతి పత్రం అందుకున్న అధికారులు స్పందించి విచారణకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లింగోటం గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# కోతుల తరిమివేతకు చింపాంజీ వేసిన వేసిన కాంగ్రెస్ నేత

**- ప్రభుత్వం కోతుల బెడద పై దృష్టి సారించాలి**

మేకార్తి దినపత్రిక



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలంలోని సిద్దాపూర్ లో కోతుల బెడద అధికంగా ఉండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోతుల బెడద వల్ల గ్రామంలోని ప్రజలు ఇంట్లో నుండి బయటకు రావాలంటే భయంతో కొట్టుమిట్టాడుతున్నారు. అంతేకాకుండా గ్రామంలోని పంట పొలాల్లోని కూరగాయలను నాశనం చేస్తున్నాయని అదేవిధంగా గ్రామంలోని ప్రజలను కూడా తీవ్ర ఇబ్బందులు పెడుతున్నాయని కోతుల భార్య నుంచి రక్షణ కోసం గ్రామంలోని ఏడవ వార్డు మహిళలు తమ సొంత డబ్బులతో చింపాంజీ డ్రస్ కొనిచ్చారు. మహిళలు కొనిచ్చిన చింపాంజీ డ్రస్సును ధరించి ఈరోజు చింతల దేవయ్య అనే కాంగ్రెస్ నేత కోతులను తరిమివేశారు. ఇకపైన గ్రామంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం కోతుల బెడద పై దృష్టి సారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో వార్డు సభ్యుడు పొలం అంజి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి మున్సిపాలిటీకి అప్పుల విముక్తి..

మేకార్తి దినపత్రిక

కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో గౌరవ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కామారెడ్డి మున్సిపల్ ఎన్నికలపై కీలక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ. కామారెడ్డి మున్సిపాలిటీలో గత రెండేళ్లుగా అవినీతి జరగనివ్వడం లేదు గత పాలకుల హయాంలో మున్సిపాలిటీలో భారీగా అవినీతి జరిగింది. టెండర్ల పేరిట ఉచితంగా పంపిణీ చేయాల్సిన నీటికి మున్సిపాలిటీలో బిల్లులు తీసుకున్నారు. చేయని పనులు చేసినట్టు, వేసిన రోడ్లపై మళ్ళీ రోడ్లు వేస్తూ గత పాలకులు మున్సిపాలిటీలో 70 కోట్ల అప్పుల ఊబిలోకి మార్చారునేను గెలిచిన రెండేళ్లలో ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు, ప్రజల నుంచి రావలసిన పన్నుల ద్వారా రూ. 30 కోట్ల అప్పుల భారం తగ్గించాను. ఇంకా రూ. 40 కోట్ల అప్పు ఉంది కామారెడ్డి పట్టణంలో వరదలు వస్తే ప్రభుత్వానికి రూ. 10 కోట్ల ప్రతిపాదనలు పంపితే రూ. కోటి మాత్రమే మంజూరు చేశారు. 2022 సంవత్సరంలోనే అమృత్ 2.0 స్కీం కింద గత ప్రభుత్వమే 83 కిలోమీటర్ల పైప్ లైన్ కోసం రూ. 93 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఇప్పటివరకు సగానికి పైగా పనులు పూర్తయ్యాయి ఆ పనులకు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభిస్తూ తానే మంజూరు చేసానని షబ్బీర్ అలీ చెప్పుకుంటున్నారు. మాజీ సీఎం కేసీఆర్ కామారెడ్డి నుంచి పోటీ చేస్తారని 93 కోట్ల ప్రొసీడింగ్ ఇచ్చారు. టుఫిడ్ కో ద్వారా గతంలో మాజీ ఎమ్మెల్యే రూ. 23.50 కోట్ల నిధులు మంజూరు తెచ్చారు. నాటి రోడ్లను మార్పులు చేసి కొత్తగా మంజూరు తెచ్చి తామే తెచ్చామని చెప్పుకుంటున్నారు. యూఐ డి ఎఫ్ కింద 18.70 కోట్లు ఈ ప్రభుత్వం మంజూరు చేసింది.. వచ్చిన నిధులతో ప్రజలకు ఉపయోగపడేలా నేను చేసిన ప్రతిపాదనలు ఇతర పనులకు మల్లిస్తే మళ్ళీ వెళ్లి గొడవ చేస్తే రివైజ్ చేసి పంపితే టెండర్ కూడా అయింది. ఎమ్మెల్యే ఎక్కడున్నాడు. ఏం చేస్తున్నాడు అని మాట్లాడుతున్నారు తాను చేసిన పనులు గొప్పలు చెప్పుకోవడం లేదని, అలా చెప్పుకుంటేనే ఉన్నట్టా నలుగురిని వెంటేసుకుని, నాలుగు కార్లలో తిరిగితేనే పని చేసినట్టా సర్వే నంబర్ 6 లో కబ్జాలను తొలగించి రైతులకు అందుబాటులోకి తెచ్చాం -ఆ కబ్జాల వెనక లేని లీడర్ లేదు. రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి, సబ్ లైటింగ్ ఏరియా, మూడు పై ఓవర్ల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే అధికారులు సర్వే కూడా పూర్తి చేశారు. కామారెడ్డికి వచ్చే రింగ్ రోడ్డు ఎక్కడ అనేది చెప్తే అమాయక రైతులను రింగు రోడ్డులో భూమి పోతుందని తక్కువ ధరకు భూములు కొనే అవకాశం ఉందని ఎక్కడ రోడ్డు వేసేది చెప్పడం లేదు. దానికి సంబంధించిన డిపిఆర్ కూడా కేంద్రానికి ఇవ్వడం జరిగింది.. వెరైఫికేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది రైల్వే మడిగెల తొలగింపు కోసం మూడు నోటీసులు జారీ అయ్యాయి.. ఇంచార్జి మంత్రి వద్దకు వెళ్లి మడిగెలు ఎక్కడికి పోకుండా చేసానని చెప్పుకుంటున్నారు మున్సిపల్ ఎన్నికల వరకు ఆగాలని, ఎన్నికల తర్వాత పాలకవర్గం నిర్ణయం తీసుకుంటుందని ఇంచార్జి మంత్రి తెలిపారు. కామారెడ్డిలో ఏ కార్యక్రమం అయినా సమాచారం ఇవ్వకుండా చేస్తున్నారు. ఇంచార్జి మంత్రి ఉన్నారు కదా.. ప్రభుత్వం తమదే కదా అని ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు. సమయానికి అడిషనల్ కలెక్టర్ తో ఫోన్ చేయిస్తున్నారు. పనులు జరగాలని, ప్రజలకు నష్టం కలగవద్దని మాత్రమే సైలెంటుగా ఉన్నా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీకి ఒక్కొక్క చెక్కు ఇవ్వడానికి రూ. 2 వేల నుంచి రూ. 5 వేలు తీసుకుని ఇస్తున్నారు. తనవద్ద పేర్లతో సహా ఆధారాలు ఉన్నాయి. ఇది అబద్ధమని ఎవరైనా చెప్తే తాను మరొక ప్రెస్ మీట్ పెట్టి వివరాలన్నీ చెప్త సాధారణ ప్రజల వద్ద రూ. 20 వేలు తీసుకున్నారు. ఒక లీడరే ఆరునెలల్లో నాలుగు లక్షలు తీసుకున్న పేర్లు కూడా చెప్తా రెండేళ్లలో తాను ఎవరి దగ్గరా రూపాయి తీసుకోలేదు టేక్రియాల్ నుంచి నర్సన్నపల్లి వరకు డివైడర్లు కట్టి



లో క్వాలిటీ కేబుల్ తో సెంట్రల్ లైటింగ్ వేసారు. ఫలితంగా కేబుల్ చెడిపోయి 20 రోజులు కరెంట్ లేకుండ పోయింది కొత్త కేబుల్ వేయాలంటే రూ. 80 లక్షలు కావాలి. నామమాత్రంగా చేయించాలంటే రూ. 8 లక్షలు అవసరం. దానికోసం అధికారులతో మాట్లాడి చేయించేసరికి 20 రోజుల సమయం పడితే ఎమ్మెల్యే ఎక్కడున్నాడు అని అడిగారు. మున్సిపల్ కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ చెల్లిస్తున్నాము, విద్యుత్ బకాయిలు చెల్లించాము.. కార్మికులకు ప్రతి నెల జీతాలు ఇస్తున్నాము మున్సిపాలిటీకి ఏడాదికి రూ. 18 కోట్ల ఖర్చు ఉంటే ఆదాయం మాత్రం రూ. 6 కోట్లు మాత్రమే ఉంది కామారెడ్డి అభివృద్ధి చెందినపుడల్లా పైసలు వచ్చే పనులే చేపట్టారు. గతంలో లే ఔట్లు ఇవ్వడానికి ఎకరానికి రూ. లక్ష వసూలు చేసేవారు.. ప్రస్తుతం వెయ్యి ఎకరాలు రూపాయి లేకుండా లే అవుట్లు చేయించాము. మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ గెలిస్తే చైర్మన్ ఒక్కరేనని, ఒక పార్టీ గెలిస్తే నలుగురు చైర్మన్లు.. మరొక పార్టీ గెలిస్తే తాత, కొడుకు, మనవడు, తాత తమ్ముడు అందరు చైర్మన్లు. రోడ్డు విస్తరణ కోసం నా ఇల్లు కూల్చేసుకుని క్యాంప్ ఆఫీసులో తాను ఉంటున్నా మసీదు వాళ్ళు కూడా జరగడానికి రెడీగా ఉన్నారు.. రాజకీయం చేసి గుడికి సంబందించిన గోడ కూల్చేసి రోడ్డు వేస్తారట అని మంజూరైన రోడ్డు పనులు కాకుండా అడ్డుకుంటున్నారు. కామారెడ్డి అంటే షబ్బీర్ అలీ అని చెప్పుకుంటారు.. రోడ్డు వెడల్పు కోసం ఆయన ఇల్లు కూల్చేసుకుంటే నిజాయితీ పరుడని చెప్పేవాళ్ళము. కానీ ఆయన మడిగెలు ఇప్పటికి అద్దెకు ఇస్తున్నారు.. రేషన్ షాపు కూడా ఇతరులకు ఇచ్చే పరిస్థితి లేదు అవినీతి లేని కామారెడ్డి కోసం మాత్రమే నా ప్రయత్నం.. కామారెడ్డి పట్టణ ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వ సలహాదారు జీతం లక్ష.. ఆయన పరిధి జిల్లా పరిషత్ చైర్మన్, వైస్ చైర్మన్.. ఇది కాదని ఆయన తన జీతం స్లిప్ చూపించాలి. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మాత్రమే ప్రోటోకాల్ ఉంది. ఆయనకు ప్రభుత్వం క్యాబినెట్ హోదా కల్పించింది షబ్బీర్ అలీ నిజామాబాద్ వదిలి తన ప్రాంతం కామారెడ్డి అని ఇక్కడికి వస్తానని మాటిస్తే ప్రోటోకాల్ పక్కన పెట్టి ఆయన వెనకే ఉంటా.. అలా చేయకపోతే తన పేరు రమణారెడ్డి కాదని సవాల్. భవిష్యత్తులో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి వచ్చినా ఆయన గెలుపుకోసం పని చేస్తానని రావాలో కామారెడ్డిలో ముస్లింలు ఎవరైనా చనిపోతే స్మశాన వాటికకు తీసుకెళ్లేందుకు వాహనం లేదు ఆయన వర్గానికే ఇప్పటికి ఆ వసతి కల్పించలేదు రూ. 24 లక్షలు పెట్టి వాహన వసతి కల్పించాను నేను కులసంఘాలు, ఆలయాలకు సుమారు రూ. 100 కోట్లు ఇచ్చాను.. మసీదులకు కూడా ఇచ్చాను రూ. 150 కోట్ల హామీ గురించి అడగడానికి నువ్వెవరు.. అది నా సొంత డబ్బులతో చేపట్టే పని.. దానికి కట్టుబడి ఉన్నా కల్లాల ఏర్పాటు కోసం స్థలం కేటాయించాలని ప్రభుత్వానికి ఇప్పటికి మూడుసార్లు లేఖలు రాస్తే ఇప్పటికి స్పందన లేదు కులసంఘాలు, ఆలయాలకు ఇచ్చిన నిధులకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రొసీడింగ్స్ ఇవ్వనని ముందే చెప్పిన మీరు గుడులు, సంఘాలకు ప్రొసీడింగ్స్ ఇచ్చారు.. ఒక్క వెయ్యి రూపాయలైన సొంత నిధులు ఇచ్చారా. నా సొంత డబ్బులతో చేపట్టే పనులకు మీకేం అవసరం.. అడగడానికి నువ్వెవర. నా హామీ గురించి అడిగే ముందు మీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి తులం బంగారం ప్రస్తుతం రూ. 2 లక్షల వరకు ఉంది.. వచ్చే నెలలో రూ. 3 లక్షలు అయ్యేలా ఉంది. ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం ఇప్పించు. ఆయన అన్నారు.

# గద్దర్ జయంతి వేడుకలు ఘనంగా

**- "గద్దర్ స్ఫూర్తితో బీసీ రాజాధికారం సాధిద్దాం"**

**- చాపర్తి కుమార్ గాడ్గే పిలుపు**


మేకార్తి దినపత్రిక



ప్రజా యుద్ధనౌక, తెలంగాణ స్వరాష్ట్ర పోరాటయోధుడు గద్దర్ (గుమ్మడి విఠల్ రావు) జయంతి సందర్భంగా హన్మకొండలో ఘనంగా నివాళు లర్పించారు. రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు చాపర్తి కుమార్ గాడ్గే మాట్లాడుతూ గద్దర్ జీవితమంతా సామాజిక న్యాయం, సమ సమాజ నిర్మాణం కోసం సాగిన నిరంతర పోరాటమని పేర్కొన్నారు. తన గొంతును పాటగా, గజ్జెను ఆయుధంగా మార్చుకుని అణచివేతకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం నింపిన మహోన్నత నాయకుడు గద్దర్ అని కొనియాడారు. సమాజంలో అసమానతలు, వివక్షలపై ఆయన చేసిన పోరాటం తరతరాలకు మార్గదర్శకమని తెలిపారు. 'గద్దర్ అవార్డ్స్' పేరుతో ప్రతిభావంతులైన కవులు, కళాకారులు, సినీ ప్రముఖులను సత్కరించేందుకు నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గద్దర్ స్ఫూర్తితో బహుజన, బీసీ సంఘాలు ఐక్యంగా రాజ్యాధికార సాధన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వకీల్ రాచకొండ ప్రవీణ్ కుమార్, రాజ్, ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఫౌండర్ అధ్యక్షుడు బిరుదు రాజు శ్రీధర్ రాజు, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతర సందర్భంగా చెట్లకు సంరక్షణ చేసిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

మేకార్తి దినపత్రిక



నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలో మేడారం సమ్మక్క సారలమ్మ పండుగను పురస్కరించుకొని గుండ్రపల్లి గ్రామ వాస్తవ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జీవవైవిధ్య అంబేద్కర్ పురస్కార మహానంది జాతీయ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య వారింట్లో బంధుమిత్రులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. తనంతరం చెరువు కట్ట పెద్దమ్మ తల్లి గుడి వద్ద చెట్లకు సంరక్షణ చేసి నీళ్లు పోయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలుష్యం నివారించడానికి పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచాలని పిలుపునిచ్చారు. ముదిరాజ్ సంఘ పెద్దలు పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మించడం జరిగింది. వారి ఆధ్వర్యంలో నేను నాటిన మర్రి రావి వేప మొక్కలు ఇప్పుడు చెట్లు అయినవి. ఇంకా ముందు తరాలకు మహా వృక్షాలు కావాలని మానవాళి ప్రాణకోటి జీవులకు మంచి వాతావరణం అందించాలని భగవంతుని ప్రార్థించారు. మేడారం సమ్మక్క సారలమ్మ వన దేవతల జాతరకు విచ్చేసిన భక్తులందరికీ వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# మేడారం సమ్మక్క-సారలమ్మ కుంభమేళలో బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక



ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలకు, సామూహిక భక్తి శ్రద్ధలకు, చైతన్యానికి, సమష్టి ఆధ్యాత్మిక ప్రాభవానికి ప్రతీక మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర. శుక్రవారం సాయంత్రం నిండు పౌర్ణమి రోజున టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సమ్మక్క సారలమ్మ జాతరలో తన ఎత్తు బంగారం మొక్కు చెల్లించుకొని అమ్మవార్లను తనివితీరా దర్శించుకున్నారు. లక్షలాది భక్తుల మధ్య అమ్మవార్ల ప్రత్యేక దర్శన అనుభూతి జీవితంలో మరచిపోలేనిది మరుపురానిది అని సమ్మక్క-సారలమ్మ పైడిద్దిరాజు, గోవిందరాజుల వారి దర్శన బాగ్యం శుక్రవారం నిండు పౌర్ణమి సాయంత్రం వేళ వారి దీవెనలు అందుకోవడం జరిగింది. కోరిన కోరికలు తీర్చే ఆ వనదేవతల అమ్మవార్లు, రాజుల దీవెనలతో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అష్టఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాల జీవితం కలగాలని ప్రార్థించారు.

# లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రేపు కళ్యాణ మహోత్సవం

మేకార్తి దినపత్రిక



గీసుకొండ మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగుతున్నాయి. ఈ నెల 29వ తేదీ నుంచి ప్రారంభమైన ఉత్సవాల్లో భాగంగా గత రెండు రోజులుగా అధ్యయనోత్సవాలు, ద్రావిడ వేద పారాయణాలు నిర్వహించారు. నేడు ఉదయం గణపతి పూజలు నిర్వహించి, ఆరేపల్లి హవేలి గ్రామం నుంచి పుట్టమట్టి తెచ్చే కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. రేపు స్వామివారి ఎదుర్కొల్లు, కళ్యాణ మహోత్సవం వైభవంగా జరగనుందని ఆలయ అర్చకులు, కమిటీ నిర్వాహకులు తెలిపారు. అలాగే ఫిబ్రవరి 2వ తేదీన కెనాల్ సమీపంలోని స్వయంభూ నరసింహుల గుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఉత్సవాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని భక్తులకు వారు పిలుపునిచ్చారు.

# ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగలను పట్టిన దమ్మపేట పోలీసులు

మేకార్తి దినపత్రిక
దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్ దొంగతనం కేసును దమ్మపేట పోలీసులు చాకచక్యంగా ఛేదించి, ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, దొంగిలించిన (90) కిలోల కాపర్ వైర్, దొంగతనానికి ఉపయోగించిన వైరు కట్టర్-1, రెంచులు -5, గడ్డపలుగు-1మరియు నిందితుల వద్ద నుండి మొబైల్ ఫోన్స్-3 మరియు రవాణా కి ఉపయోగించిన మారుతి సుజుకి కారు రి. నెం: టిజి-07-ఎక్స్-1983 స్వాధీనం చేసుకున్నారు. నిందితుల వివరాలు ఏ 1: పల్లా లోవరాజు తండ్రి: అప్పారావు, వయసు 33 సంవత్సరాలు, కులము యాదవ, నివాసం: చిన్న చంకలపూడి గ్రామము, పత్తిపాడు మండలం, కాకినాడ జిల్లా, ఏ 2- రేఖ సుదీర్, తండ్రి : బాబురావు,19 సంవత్సరాలు, కులం: యాదవ, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం పారుపాక గ్రామం, రౌతులపూడి మండలం, కాకినాడ జిల్లా, ఏ--3: సారిక సురేష్, తండ్రి : సూర్యనారాయణ, వయస్సు: 28 సంవత్సరాలు, కులం :తూర్పు కాపు, నివాసం: వేములూరు గ్రామం, కొవ్వూరు మండలం ఈ సందర్భంగా దమ్మపేట సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ముగ్గురు నేరస్తులు దమ్మపేట మండలం దొంగలించిన ట్రాన్స్ఫర్మెర్స్ 90 కిలోల కాపర్ వైర్ ని దమ్మపేట గ్రామంలో చెట్ల పొదలలో పెట్టి వెళ్ళిపోయారు అని, డబ్బులు అవసరమై శనివారం ఉదయం సమయంలో దమ్మపేట కు కారులో వచ్చి, కారు డిక్కీ లో పెట్టుకొని రాగి వైర్ ను రాజమండ్రి లో అమ్ముకుందాం అని వెళ్తుండగా అచ్యుతాపురం క్రాస్ రోడ్డు వద్ద ఉదయం 11:00 గంటలకు నేను మా సిబ్బంది అయిన లక్ష్మణ్, రామకృష్ణరెడ్డి, కాలేశవలీ, రమేష్, నాగ ముత్యం తదితరులు వాహన తనికి చేయుచుండగా అట్టి వాహన తనిఖీలో



పట్టుపడినారు అని, ప్రజా ఆస్తిని ధ్వంసం చేయడం లేదా దొంగతనానికి పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పైన తెలిపిన ముగ్గురు నిందితులపై సెక్షన్ 111(2)(బి) బి. ఎన్.ఎస్ ప్రకారం ఆర్గనైజేడ్ క్రైమ్ కింద వారికీ జీవిత ఖైదు పడే విధముగా కేసు ఫైల్ చేయడం జరిగింది అన్నారు. ప్రజలు ఎవరైనా అనుమానాస్పద కార్యకలాపాలను గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. దొంగలను పట్టుకున్నందుకు ఎస్. పి రోహిత్ రాజ్, డిఎస్పీ సతీష్ కుమార్, సి.ఐ నాగరాజు లు దమ్మపేట సబ్ ఇన్స్పెక్టర్ సాయి కిషోర్ రెడ్డి ని, పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, రామకృష్ణ రెడ్డి లను అభినందించారు .

# క్రీడలతోనే మానసిక వికాసం వస్తుందన్న ఎంఈఓ

- సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

మేకార్తి దినపత్రిక
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అచ్చంపేట మండల విద్యాధికారి జీవన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు ప్రతి ఒక్కరికి అవసరమని అవి శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి తోడ్పడతాయని తెలిపారు శనివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో సీఎం కప్ క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. క్రీడలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికి వస్తాయని అన్నారు. విద్యార్థులు విద్యారంగంలోనే కాకుండా క్రీడారంగంలో కూడా ముందుండాలని సూచించారు. క్రీడల వల్ల మానసిక ఒత్తిడి తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పీడీలు మరియు పిఈటిలు అదేవిధంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌పై సిట్ విచారణ కక్షసాధింపే

- కాకతీయ యూనివర్సిటీలో రజక విద్యార్థి సంఘం నల్లబ్యాడ్జీతో నిరసన

మేకార్తి దినపత్రిక
మాజీ ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు కేసీఆర్‌పై సిట్ (సిట్) విచారణ పేరుతో నోటీసులు జారీ చేయడం ముమ్మాటికి కక్షసాధింపు చర్యేనని కాకతీయ యూనివర్సిటీ రజక విద్యార్థి సంఘం ఇన్‌చార్జ్ కోరపల్లి రాజేష్ తీవ్రంగా విమర్శించారు. ఇది ప్రజాపాలన కాదని, ప్రతికార పాలనకు నిదర్శనమని ఆయన ఆరోపించారు. కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద సంఘం నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ, ప్రతి ఎన్నికల ముందు బీఆర్ఎస్ నాయకులను వివిధ కేసుల పేరుతో వేధించడం ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల పేరుతో ఇప్పటికే కేటీఆర్, హరీశ్ రావు, సంతోష్ రావులను విచారించిన తర్వాత ఇప్పుడు కేసీఆర్‌పైనా సిట్ విచారణకు పూనుకోవడం దారుణమని మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఇంటెలిజెన్స్ లేదా పోలీసు వ్యవస్థలు తీసుకునే చర్యలను రాజకీయ కోణంలో చూపించడం సరికాదని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం ప్రజల దృష్టి మళ్లించేందుకే ఇటువంటి విచారణలు చేపడుతోందని ఆరోపించారు. వెంటనే కేసీఆర్‌కు పంపిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కోరపల్లి రాజేష్‌తో పాటు విద్యార్థి సంఘు నాయకులు పాల్గొన్నారు.



# స్వర్గరథం మరమ్మతుకు 50 వేల విరాళం

- సముద్రాల యాకస్వామి దాతృత్వం

మేకార్తి దినపత్రిక
శ్యాయంపేట హాకలి గ్రామంలో నిరుపయోగంగా ఉన్న స్వర్గరథం (వైకుంఠ రథం) మరమ్మతుల కోసం సముద్రాల యాకస్వామి (స్టేషన్) శనివారం 50,000 నగదు విరాళాన్ని అందజేశారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అంతిమ యాత్రలు సజావుగా సాగేందుకు రథాన్ని బాగు చేయించాలనే ఉద్దేశంతో ఆయన ఈ ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాలి యాకయ్య మాట్లాడుతూ, యాకస్వామి చూపిన దాతృత్వం అభినందనీయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి ముందుండి సహకరిస్తున్న ఆయనను గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఊరుగొండ అనిత మురళి, గ్రామ పార్టీ అధ్యక్షుడు జూల రమేష్, దాడి శివతో పాటు పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.



# మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనం చేసుకున్న మడే పూర్ణిమ

- ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మడే పూర్ణిమ



మేకార్తి దినపత్రిక
ఆదివాసి వన దేవతలు అరణ్యం విడిచి మేడారం గద్దల పై కొలువై ఉండగా శనివారం వారి దర్శనాన్ని ములుగు జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మండపూర్ణిమ దర్శించుకున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మహా జాతర ఏర్పాట్లు భక్తులకు చాలా సౌకర్యవంతంగా మరియు జీవకల ఉట్టిపడే విధంగా ఏర్పాటు చేయడం చాలా ఆకట్టుకునేలా ఉందని ప్రభుత్వాన్ని ప్రశంసించారు సమ్మక్క సారలమ్మ ఆదివాసీ వనదేవతలు ప్రపంచ ప్రజలందరి దృష్టిని ఆకర్షించిందని ఈ సంవత్సరం వివిధ దేశాల నుండి భక్తులు రావడం చాలా గొప్పగా ఉందని ముఖ్యంగా న్యూజిలాండ్ నుంచి వచ్చిన ఆదివాసి వారు వారి నృత్యాలతో ఇక్కడి ప్రజలను ఆకట్టుకున్నారని భక్తుల మన్ననలు చురగున్నారని తెలియజేశారు వీరితోపాటు వరంగల్ డిఎం అండ్ హెచ్ ఓ బోధ బోయిన సాంబశివ వారి ఫ్యామిలీ మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కొమరం ఆనంద్ మరియు సమ్మక్క సారలమ్మ పూజారులు సురేందర్ నిర్మల వారితో ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తొగరు చెన్నారెడ్డి

మేకార్తి దినపత్రిక
చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామానికి చెందిన కాసాని రాజు కుటుంబ కారణాలతో ఇటీవల మనస్థాపానికి గురై మృతి చెందగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు తొగరు చెన్నారెడ్డి,నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం మృతుడి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో వార్డు మెంబర్ నూనె స్వామి,మంద శంకర్, ఆకుల మహేష్,వల్లాజి మహేందర్,పిల్లల వీరన్న,పులి చేరు నరేష్,నల్లగుంట్ల శ్రీను, కాసాని రమేష్ తదితరులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



# సెయింట్ జోసెఫ్ స్కూల్ 14వ వార్షికోత్సవానికి ఘనంగా శుభాకాంక్షలు

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇలాంటి విద్యాసంస్థలు దోహదం చేస్తాయి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

మేకార్తి దినపత్రిక
వీరులపాడు మండలం జగన్నాధపురం గ్రామంలో ఉన్న సెయింట్ జోసెఫ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 14వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి పాల్గొని స్కూల్ యాజమాన్యానికి ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల మాట్లాడుతూ విద్యతో పాటు నైతిక విలువలు క్రమశిక్షణను పెంపొందించేలా ఇలాంటి విద్యాసంస్థలు పనిచేయడం అభినందనీయమని పేర్కొన్నారు గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న సెయింట్ జోసెఫ్ స్కూల్ యాజమాన్యాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు
ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం వారు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు



# వనమాలకు నివాళులు అర్పించిన ఇనగాల

మేకార్తి దినపత్రిక
శనివారం రోజున మొండ్రాయి గ్రామంలో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కేశవులు తల్లి కీ,,శే,,మడత వనమాల మరణించిన వార్త తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వరంగల్ కూడా చైర్మన్ హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఈయనతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# ప్రముఖ వైద్యులు డాక్టర్ నీరుకొండ శ్రీనాథ్ ప్రసాద్ అస్తమయం

మేకార్తి దినపత్రిక
నందిగామ ప్రాంతంలో ప్రముఖ పిల్లల వైద్యులుగా ప్రసిద్ధిగాంచి సుమారుగా 30 సంవత్సరాల పాటు వైద్య సేవలు అందించిన డాక్టర్ ఎన్ఎస్ ప్రసాద్ వయోభారం హైదరాబాదులోని వారి స్వగృహంలో మరణించినారు వీరు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు వాసిరెడ్డి శివలింగ ప్రసాద్ ప్రథమ పుత్రుడు వీరి సతీమణి కీర్తిశేషులు విజయ కుమారి ప్రముఖ ప్రసూతి వైద్యురాలిగా ఈ ప్రాంతంలో అందరికీ సుపరిచితురాలు డాక్టర్ నీరుకొండ శ్రీనాథ్ ప్రసాద్ మరణానికి నందిగామ ప్రాంతంలోని ప్రముఖులు వాసిరెడ్డి సాంబశివరావు వాసిరెడ్డి హనుమంతు రావు డాక్టర్ భాను ప్రసాద్ డాక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరావు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు



# కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మండల అధ్యక్షులు సిద్దేన రమేష్

మేకార్తి దినపత్రిక



చెన్నారావుపేట మండలం కోనాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోరే ప్రభాకర్ మరణించగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిద్దన రమేష్ వారి భౌతికకాయన్ని సందర్శించి పూలమాలవేసి నివాళర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు,వార్డు మెంబెర్స్ పోతరాజు రాజు,అన్నెబోయిన రమేష్,పురం మల్లయ్య,నందికొండ దేవేందర్ రెడ్డి,గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కర్రే రమేష్,కీసరి రమేష్,కోరే అశోక్,కోరే రవి,కోరే బక్కులు గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు మూడు పంథాల ఆధ్వర్యంలో తుంగపూతకు డ్రోన్ తో పిచికారి

- తుంగపూతతో ప్రాణహాని వైద్యులు వెల్లడి.



మేకార్తి దినపత్రిక
నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మున్నూరు కాపు మూడు పంథాల ఆధ్వర్యంలో శనివారం రోజున నల్ల పోచమ్మ గుడి వద్ద,గుడికి ఆనుకొని ఉన్న మల్లారెడ్డి చెరువు కింద మరియు పరిసర ప్రాంతాలలో ఉన్న తుంగపూతతో ఎంతో ప్రాణహాని ఉందని, ఆ తుంగపూతతో వచ్చే గాలి వలన కండ్లు పోయే ప్రమాదం ఉందని డాక్టర్లు స్థానికులకు చెప్పడంతో మున్నూరు కాపు మూడు పంథాల పెద్దమనుషులకు పెద్ద కాపులకు చెప్పడంతో వెంటనే స్పందించి శనివారం రోజున ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు తుంగపూత పైన డ్రోన్ తో పిచికారి చేయించడం జరిగింది. స్థానికులు చెప్పగానే వెంటనే స్పందించిన మున్నూరు కాపు మూడు పంథాల సదరులు, పెద్దమనుషులకు ప్రజల ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మూడు పంథాల సదరులు తెడ్డు బాల్ రెడ్డి, గోర్త దేవేందర్, బండి పోశెట్టి తో పాటు పెద్దకాపులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# మరోమారు జంటగా శివాజీ, లయ

నేరుగా ఓటిటిలోకి సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'.



టాలీవుడ్ సీనియర్ నటీనటులు శివాజీ, లయ చాలా కాలం తర్వాత జంటగా నటించిన క్రైమ్ కామెడీ చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం థియేటర్లకు రాకుండా నేరుగా డిజిటల్ వేదికగా విడుదలవుతోంది. అయితే ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఈటీవీ విన్ దక్కించుకోగా.. తాజాగా స్ట్రీమింగ్ వివరాలను వెల్లడించింది. ఈ సినిమాను ఫిబ్రవరి 12 నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్లు ప్రకటించింది.ఒకప్పుడు వెండితెరపై సూపర్ హిట్ జోడీగా పేరు తెచ్చుకున్న శివాజీ, లయ కాంబినేషన్ అనగానే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. 'స్వయంవరం', 'టాటా బిర్లా మధ్యలో లైలా' వంటి చిత్రాల్లో వీరి కెమిస్ట్రీకి మంచి గుర్తింపు దక్కింది. ఇప్పుడు మళ్ళీ ఒక వెరైటీ టైటిల్‌తో, క్రైమ్ ఎలిమెంట్స్ కలిసిన కామెడీ ఎంటర్‌టైనర్‌తో వీరు రాబోతుండటం విశేషం. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.

# నా రాజకీయ ప్రవేశం ప్రభావం పడుతుందనుకున్నా

విజయ్ హీరోగా నటించిన 'జన నాయగన్' చిత్రం వివాదాల్లో చిక్కుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దర్శక నిర్మాతలు దీనిపై స్పందించగా.. తాజాగా విజయ్ ఈ విషయంపై మాట్లాడారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో 'జన నాయగన్'కు ఇలా జరగడం చాలా బాధగా ఉందన్నారు. నా నిర్మాతల గురించి నాకు బాధగా ఉంది. నేను రాజకీయాల్లోకి రావడం వల్లే నా సినిమాకు ఇలా చేస్తున్నారు. నా కారణంగా నిర్మాతలు ఇబ్బంది పడుతున్నారు. రాజకీయరంగంలోకి రాకముందే వీటన్నిటికీ సిద్ధమయ్యాను. నా సినిమాపై ఈ ప్రభావం పడుతుందని ముందే ఊహించాను' అని తెలిపారు. ఈ సినిమా నిర్మాత వెంకట్ కె.నారాయణ కూడా దీని విడుదల ఆలస్యం కావడంపై ఇటీవల బాధపడ్డారు. దశాబ్దాల పాటు అభిమానులను అలరించిన విజయ్‌కు సినిమాల నుంచి మంచి వీడ్కోలు దక్కాలని ఆయన ఆకాంక్షించినట్లు చెప్పారు. కానీ, పరిస్థితి తమ చేయి దాటిపోయిందని ఆవేదన వ్యక్తంచేశారు. సెన్సార్ సమస్య వల్ల ఈనెల 9న విడుదల కావాల్సిన 'జన నాయగన్' వాయిదా పడింది. ఈ చిత్రానికి యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సెన్సార్ బోర్డుకు అదే తేదీన మద్రాస్ హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ సీబీఎఫ్‌సీ మద్రాసు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించింది. సెన్సార్ సర్టిఫికెట్ జారీపై న్యాయస్థానం తాత్కాలిక స్టే విధించగా.. నిర్మాణసంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సినిమా విడుదల విషయంలో జోక్యానికి నిరాకరించిన అత్యున్నత న్యాయస్థానం మద్రాసు డివిజన్



బెంచ్‌నే ఆశ్రయించాలని నిర్మాతలకు సూచించింది. ఈనెల 21న సుదీర్ఘ వాదనల అనంతరం డివిజన్ బెంచ్ తీర్పును రిజర్వ్ చేసింది. సినిమాకు యూ/ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. మరోసారి దీనిపై విచారణ జరపాలని ఆదేశించింది.

# క్లాసూ... మాసూ

ఒకవైపు 'పెద్ది' సినిమా చిత్రీకరణలో పాల్గొంటూనే... మరోవైపు కొత్త సినిమా కథకు సంబంధించిన పనులపై దృష్టి పెడుతున్నారు రామ్‌చరణ్. 'పెద్ది' తర్వాత ఆయన సుకుమార్ దర్శకత్వంలో సినిమా చేయనున్న సంగతి తెలిసిందే. ఆ సినిమా కోసం సుకుమార్ ఎప్పట్నుంచో కథని సిద్ధం చేస్తున్నారు. ఆయన తరహా ఓ క్లాస్ కథతోపాటు... అందుకు పూర్తి భిన్నంగా ఒక మాస్ కథనీ సిద్ధం చేసినట్టు సమాచారం. 'రంగస్థలం'లో రామ్‌చరణ్‌ని మాస్ పాత్రలోనే చూపించారు సుకుమార్. మరోసారి అలాంటి విభిన్నమైన పాత్రలోనే రామ్‌చరణ్‌ని చూపించాలని సుకుమార్ భావిస్తున్నట్టు సమాచారం. రామ్‌చరణ్ కూడా మాస్ కథకే పచ్చజెండా ఊపారని సమాచారం. అందులో లుక్ కూడా గత సినిమాలకు భిన్నంగా ఉంటుందని తెలుస్తోంది. ఈ ఏడాది వేసవిలోనే ఈ సినిమా చిత్రీకరణని ప్రారంభించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. 'పుష్ప' చిత్రాల తర్వాత సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లో 'పెద్ది' చిత్రీకరణ సాగుతోంది. ప్రత్యేకంగా తీర్చిదిద్దిన ఓ సెట్‌లో పాటని చిత్రీకరిస్తున్నారు.






# శ్రీవారిని దర్శించుకున్న అనిల్ రావిపూడి

## తదుపరి చిత్రం వివరాలు త్వరలోనే వెల్లడిస్తా

టాలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయన దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా వచ్చిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం భారీ విజయం పట్ల కృతజ్ఞతగా స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడానికి ఆయన తిరుమల వచ్చారు.శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడిన అనిల్ రావిపూడి తన తదుపరి ప్రాజెక్ట్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన నెక్స్ట్ మూవీపై ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయని, మరో 10 నుంచి 15 రోజుల్లో అధికారికంగా అప్‌డేట్ ఇస్తానని ఆయన స్పష్టం చేశారు. ఫిల్మ్ నగర్ సమాచారం ప్రకారం, అనిల్ తన తదుపరి చిత్రాన్ని విక్టరీ వెంకటేష్‌తో చేసే అవకాశం ఉంది. ఇది ఒక భారీ మల్టీస్టారర్ అని, ఇందులో తమిళ స్టార్ కార్తీ లేదా మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నటించే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటివరకు ఎక్కువగా ఎంటర్‌టైన్మెంట్ చిత్రాలే అందించిన అనిల్, ఈసారి పూర్తిగా కొత్త జానర్‌లో ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ వేగంగా జరుగుతోంది.



# అమ్మానాన్నల విడాకులు పాఠం నేర్పాయి


## నటి శృతిహాసన్ భావోద్వేగం

కమల్ హాసన్ వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శృతి హాసన్, ప్రస్తుతం స్టార్ హీరోయిన్‌గా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, వెండితెరపై ఆమె గ్లామర్ వెనుక ఎంతో కష్టం.. భావోద్వేగమైన గతం ఉందని ఆమె తాజాగా ఒక ఇంటర్వ్యూలో బయటపెట్టారు. తన తల్లిదండ్రులు కమల్ హాసన్, సారిక విడిపోవడం తన జీవితాన్ని ఎలా మార్చేసిందో శృతి వివరించారు. తల్లిదండ్రుల విడాకుల తర్వాత తన జీవితం ఒక్కసారిగా తలకిందులైందని శృతి చెప్పారు. 'చెన్నైలో మెర్సిడెస్ బెంజ్ కార్లలో తిరిగిన నేను, అమ్మతో కలిసి ముంబై వచ్చాక లోకల్ ట్రైన్లలో ప్రయాణించాల్సి వచ్చింది. లగ్జరీ జీవితాన్ని, అలాగే కష్టాలను కూడా చూశాను' అని ఆమె తెలిపారు. అయితే, ఈ విడాకులు తనకు ఒక గొప్ప జీవిత పాఠాన్ని నేర్పాయని ఆమె అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా ఒక స్త్రీ ఆర్థికంగా, మానసికంగా స్వతంత్రంగా ఉండటం ఎంత ముఖ్యమో తనకు అప్పుడే అర్థమైందని చెప్పుకొచ్చింది.. 'ఇద్దరు వ్యక్తులు కలిసి సంతోషంగా ఉండలేనప్పుడు, బలవంతంగా ఒకే ఇంట్లో ఉండి నరకం అనుభవించడం కంటే.. విడిపోయి విడిగా సంతోషంగా ఉండటమే మంచిది. అందుకే వారు విడిపోయినందుకు నేను ఒక రకంగా సంతోషించాను' అని శృతి హాసన్ కుండబద్దలు కొట్టారు. మొదట్లో 'ఐరన్ లెగ్' అని విమర్శలు ఎదుర్కొన్నా, తన కష్టంతో నేడు దేశంలోనే అత్యధిక పారితోషికం తీసుకునే నటీమణుల్లో ఒకరిగా నిలవడం విశేషం. ప్రజెంట్ ఈ మాటలు వైరల్ అవుతున్నాయి.

# పల్లెటూరి అమ్మాయిగా ఫిరయా అబ్దుల్లా

## భగవంతుడి మూవీలో డిఫరెంట్ రోల్


'జాతిరత్నాలు'తో ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ఫరియా అబ్దుల్లా పేరు చెబితే ఇప్పటికీ చాలామందికి చిట్టి పాత్రే గుర్తొస్తుంది. ఆ సినిమాతో వచ్చిన క్రేజ్ తర్వాత ఆమె కెరీర్ గ్రాఫ్ ఊహించినంత వేగంగా ముందుకెళ్లకపోయినా, ఫరియా మాత్రం తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకునే ప్రయత్నం చేస్తూనే ఉంది. మధ్యలో కొన్ని సినిమాలు చేసినా అవి పెద్దగా వర్కౌట్ కాలేదు. అయితే వెండితెరపై బ్రేక్ లేకపోయినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె యాక్టివిటీ ఎప్పుడూ తగ్గలేదు. గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో ఫ్యాన్స్‌కు దగ్గరగానే ఉంటూ తన పాపులారిటీని కంటిన్యూ చేస్తోంది.



ఇప్పటికే తిరువీర్ హీరోగా నటిస్తున్న 'భగవంతుడు' సినిమా టీజర్ విడుదల కావడంతో ఫరియా మళ్లీ చర్చలోకి వచ్చింది. ఈ టీజర్‌లో ఆమె లుక్, పాత్ర డిజైన్ ప్రేక్షకులను ఆశ్చర్యపరిచింది. ఒకవైపు సంప్రదాయ పల్లెటూరి అమ్మాయిలా లంగా ఓణీలో కనిపిస్తూనే, మరోవైపు కథ డిమాండ్ మేరకు బోల్డ్ షేడ్స్ ఉన్న సీన్స్‌లోనూ ఆమె కనిపించడం హైలైట్‌గా నిలిచింది. ముఖ్యంగా రొమాంటిక్ సీన్స్, లిప్‌లాక్ షాట్, చివర్లో రౌడీలకు ఎదురెళ్లే ధీటైన ఎక్స్‌ప్రెషన్స్ చూస్తే, ఫరియాను ఇప్పటివరకు చూసిన ఇమేజ్‌కు పూర్తిగా భిన్నంగా చూపించారని చెప్పొచ్చు.కంటెంట్ బలంగా ఉంటే గ్లామర్ రోల్స్ చేయడంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదని ఫరియా ఇప్పటికే పలుమార్లు చెప్పింది. అదే మాటకు తగ్గట్టుగానే రూరల్ డ్రామాలో ఆమె పాత్రను డిజైన్ చేసినట్లు టీజర్ ద్వారా అర్థమవుతోంది. గ్లామర్‌ను మాత్రమే కాకుండా, ఎమోషన్, ఆగ్రహం, అమాయకత్వం అన్నీ కలిపిన పాత్రగా ఇది కనిపిస్తోంది. ఈ సినిమాలో ఆమెకు నటన పరంగా కూడా మంచి స్కోప్ ఉన్నట్టు టీజర్ స్పష్టంగా చెబుతోంది. ఒకవైపు పల్లెటూరి అమ్మాయి అమాయకత్వం, మరోవైపు ధైర్యంగా నిలబడే మహిళగా ఆమె చూపించబోయే షేడ్స్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి.జీజీ విహారి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాతో ఫరియా మళ్లీ ఫామ్‌లోకి వస్తుందా లేదా అన్నది చూడాలి.

# చిత్రపరిశ్రమలో సెక్స్ వేధింపులు తమ్మారెడ్డి వ్యాఖ్యలతో కుదుపు

చిత్రసీమలో మరోమారు క్యాసింగ్ కౌచ్ దుమారం రేపుతోంది. తాజగా నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేసిన వ్యాఖ్యలు ఒక్కరిగా చిత్ర పరిశ్రమను కుదిపేశాయి. క్యాస్టింగ్ కౌచ్ లేదని చిరంజీవి అనగనే, గాయని చిన్మయి ఉందనేశారు. 'కాస్టింగ్ కౌచ్' లేదని మెగాస్టార్ చిరంజీవి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై సీనియర్ నిర్మాత, దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇండస్ట్రీలో వేధింపులు లేవని కొట్టిపారేయలేమని ఆయన స్పష్టం చేశారు. అంతే కాదు ఒకప్పుడు జమీందారులు, రాజులు కేవలం అమ్మాయిలను అనుభవించడానికే సినిమాలు తీసేవారని, ఆ పరిస్థితి ఇప్పటికీ కొందరిలో కొనసాగుతోందని ఆయన కుండబద్దలు కొట్టారు. ప్రస్తుతం ఏడాదికి 200 సినిమాలు వస్తున్నాయని, అందులో కొందరు ఎందుకు సినిమాలు తీస్తున్నారో వాళ్లకే తెలియదని.. కేవలం అమ్మాయిలను లోబర్చుకోవడానికే అలాంటి వారు ఇండస్ట్రీలోకి వస్తుంటారని తమ్మారెడ్డి విమర్శించారు. అయితే, సీరియస్‌గా సినిమాలు తీసే పెద్ద దర్శకులు, నటులు



వీటికి దూరంగా ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. గాయని చిన్మయి గురించి మాట్లాడుతూ.. ఆమె వేధింపులపై పోరాడితే నిషేధం విధించడం దారుణమని, ఆమెను చూసి మహిళలు స్ఫూర్తి పొందాలని సూచించారు. పరిశ్రమలో వేధింపులు ఉన్న మాట వాస్తవమే అని, కానీ టాలెంట్ ఉంటే ఎవరూ తొక్కలేరని ఆయన పేర్కొన్నారు. ఎవరికైనా సమస్య వస్తే తాము అండగా ఉంటామని, అందరం కలిసి ఈ సమస్యను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com